www.prajajwalanews.com
# ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
గురువారం | 18-12-2025 | సంపుటి: 15 | సంచిక: 180 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగాని సుగ్రీవుడు, 9441284503

## మూడో విడతలో
# 85.77% పోలింగ్



### ప్రజల నమ్మకమే పాలనకు పునాది



రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి: మంత్రి పొంగులేటి

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచన

ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్న హామీ

**యాదాద్రి జిల్లాలో అత్యధిక ఓటింగ్, నిజామాబాద్‌లో అత్యల్పం**

**3 విడతల ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు**

**వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌పై నిఘా**

**సాయంత్రానికల్లా ఫలితాల వెల్లడి**

హైదరాబాద్: రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తుది విడతలో 85.77 శాతం పోలింగ్ నమోదు కాగా, మొదటి విడతలో 84.28 శాతం, రెండో విడతలో 85.86 శాతం ఓటింగ్ జరిగింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటతో పోలింగ్ ముగియగా, ఆ సమయానికి క్యూలో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించారు. చాలా చోట్ల ఉపసర్పంచ్ ఎన్నికలు కూడా బుధవారం రాత్రికల్లా పూర్తయ్యాయి. ఈ విడతలో 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ జారీ చేయగా, 394 పంచాయతీలు, 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,752 గ్రామ పంచాయతీలు, 28,410 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. సర్పంచ్ పదవికి 12,652 మంది, వార్డు సభ్యులుగా 75,725 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. రెండు పంచాయతీలు, 18 వార్డులకు ఎన్నికలు జరగలేదు. ఈ విడతలో మొత్తం 50.56 లక్షల మంది

(మిగతా 2వ పేజీలో)



## పంచాయతీ ఫలితాలపై కాంగ్రెస్‌లో హర్షం

**గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్టంగా ఉందని రుజువైందనే అభిప్రాయం**

**సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతోనే ఇది సాధ్యమైందంటున్న పార్టీ వర్గాలు**

**సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలే కారణమని విశ్లేషణ**

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అత్యుధిక స్థానాలు గెలుపొందడంపై అధికార కాంగ్రెస్ పార్టీ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. దాదాపు 7 వేల వరకు సర్పంచ్ స్థానాలు, మెజార్టీ వార్డు స్థానాల్లో గెలు పొందడంపై పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. ూాంజవతీఅంవఎవత్ఈ ఫలితాల ద్వారా గ్రామీుణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని రుజువైందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై పల్లె ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనమని అంటుున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇమేజ్‌కు తోడు మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య సమన్వుయం మంచి ఫలితాలను సాధించి పెట్టిందని అంచనా వేస్తున్నాయి. సంక్షేమమే బాసటగా..!గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ సాధించిన

## కాలుష్యంపై ఉక్కుపాదం.. ఢిల్లీలో కొత్త నిబంధనలు



ఢిల్లీలోకి బీఎస్-6 ఇంజన్‌లేని వాహనాల ప్రవేశంపై నిషేధం

పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ నిలిపివేత

పొరుగు నగరాల నుంచి వచ్చే 12 లక్షల వాహనాలపై ప్రభావం

నిబంధనల అమలుకు 126 చెక్‌పోస్టులు, ప్రత్యేక బృందాలుపాఠశాలలు, కార్యాలయాలపై కూడా ఆంక్షలు అమలు



## బీమా రంగంలో 100% ఎఫ్‌డీఐలకు గ్రీన్ సిగ్నల్

సబ్‌కా బీమా సబ్‌కా రక్షా బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

ప్రతిపక్ష సవరణలకు నో చెప్పిన ప్రభుత్వం

పెట్టుబడులు, పోటీ, ఉద్యోగాలకు ఊతం



## మనది సహజ భాగస్వామ్యం

ఇథియోపియాకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే..

కీలక రంగాల్లో రెండు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు

ఇథియోపియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం



## పల్లె ప్రజల తీర్పు.. కాంగ్రెస్ పతనానికి నాంది!

**ఎన్నికల ఫలితాలు చరిత్రలో నిలిచిపోతాయి: కేటీఆర్**

**అధికార పక్షానికి సగం సీట్లు కూడా రాని అరుదైన పరిణామం**

**రేవంత్ పాలనపై పల్లెల్లో ప్రతిఘటనకు నిదర్శనం**

**బీఆర్ఎస్ కార్యకర్తల పోరాటానికి ప్రజల పట్టం**

హైదరాబాద్, డిసెంబరు 17 : రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఎన్నికల ఫలితాలపై స్పందించారు. సాధారణంగా పంచాయతీ ఎన్నికలు అధికార పక్షానికి అనుకూలంగా ఉంటాయని, అయితే ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ సగం సీట్లు కూడా సాధించలేకపోయిందన్నారు. ఈ ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఇంత తక్కువ స్థానాలకు పరిమితం కావడం, ప్రధాన ప్రతిపక్షం ఇంత పెద్ద సంఖ్యలో పంచాయతీలను గెలుచుకోవడం గతంలో ఎన్నడూ లేని పరిణామమన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ మోసాలు, వైఫల్యాలపై తెలంగాణ పల్లె ప్రజలు మోగించిన

(మిగతా 2వ పేజీలో)

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు రాష్ట్రపతి

హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు చేరుకున్న ముర్ము

ఉప ముఖ్యమంత్రి, మంత్రుల స్వాగతం

డిసెంబరు 22 వరకు ట్రాఫిక్ ఆంక్షలు





## ఫిరాయింపు కేసుల్లో ఐదుగురు ఎమ్మెల్యేలకు ఊరట

మిగిలిన ఐదుగురిపై ఇంకా పెండింగ్

స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ ఆగ్రహం

హైకోర్టుకు వెళ్లనున్నట్లు ప్రకటన

# మనది సహజ భాగస్వామ్యం

**ఇథియోపియాకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే..**

**కీలక రంగాల్లో రెండు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు**

**ఇథియోపియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం**



అడిస్ అబాబా: ప్రాంతీయ శాంతి, భద్రత, అనుసంధానంలో భారత్, ఇథియోపియాలు సహజ భాగస్వామ్య దేశాలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచ శాంతి, సమానత్వం, ప్రగతి కోసం రెండు దేశాలు కలిసికట్టుగా పని చేస్తున్నాయని ఉద్ఘాటించారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మంగళవారం ఇథియోపియా చేరుకున్న ప్రధాని మోదీ బుధవారం దేశ పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. 'తేనా ఇస్టిలిన్ సలామ్' అంటూ స్థానిక భాషలో ఎంపీలకు అభివాదం చేశారు. సింహాల గడ్డగా ప్రసిద్ధి చెందిన ఇథియోపియాలో అడుగుపెట్టడం అద్భుతంగా ఉందన్నారు. ఇక్కడికి వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే ఉంటుందని, తన సొంత రాష్ట్రం గుజరాత్ కూడా సింహాలకు ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ప్రధానమంత్రి హోదాలో మోదీ ప్రసంగించిన విదేశీ పార్లమెంట్లలో ఇది 18వ పార్లమెంట్ కావడం విశేషం. ఆయన మాట్లాడుతుండగా ఇథియోపియా ఎంపీలు 50 సార్లకుపైగా చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తంచేశారు.

**శుభాకాంక్షలు మోసుకొచ్చా..**

"ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా కీలక స్థానంలో ఉంది. హిందూ మహాసముద్రంలో భారత్ హృదయ స్థానంలో నిలిచింది. ఇరుదేశాలు సహజ భాగస్వామ్య దేశాలు. ఈ ఏడాది కుదుర్చుకున్న రక్షణ సహకార ఒప్పందంతో పరస్పర భద్రత పట్ల అంకితభావం మరింత బలపడింది. భారత్, ఇథియోపియాలు ఒక కుటుంబంగా కలిసి ఉంటున్నాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకోవడంతోపాటు ప్రపంచ సౌభాగ్యం కోసం కృషి చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత భారత్‌కు అండగా నిలిచినందుకు ఇథియోపియాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఉగ్రవాదంపై అవిశ్రాంతంగా పోరాటం కొనసాగిస్తున్నాం. ఈ ప్రజాస్వామ్య దేశాలయంలో ప్రసంగించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. 140 కోట్ల మంది భారతీయుల తరఫున శుభాకాంక్షలు మోసుకొచ్చా.

**జన్మభూమి మన కన్నతల్లి**

ప్రపంచంలో ప్రాచీన నాగరికతల్లో ఇథియోపియా కూడా ఒకటి. ఇది పాత, కొత్తల సమ్మేళనం. ఇక్కడ ప్రాచీన విజ్ఞానం, ఆధునిక ఆకాంక్షల మధ్య సమతూకం కనిపిస్తోంది. ఇదే ఇథియోపియా అసలైన బలం. భారతదేశ నాగరికత అత్యంత ప్రాచీనమైనది. పూర్తి ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తులోకి అడుగులు వేస్తోంది. భారత జాతీయ గీతం, ఇథియోపియా జాతీయ గేయం ఒకే అర్థాన్ని సూచిస్తున్నాయి. జన్మభూమిని కన్నతల్లిగా సంబోధిస్తున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలు, జన్మభూమిని కాపాడుకొనే విషయంలో అవే మనకు స్ఫూర్తిదాయకం. ఇథియోపియా అభివృద్ధిలో వేలాది మంది భారతీయ ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది. అభివృద్ధి చెందుతున్న దేశాలుగా మనం పరస్పరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. వ్యవసాయమే మనకు వెన్నుముక. మెరుగైన విత్తనాలు, సాగునీటి సరఫరా విధానాలు, భూమిలో సారం పెంచడంపై మనం దృష్టి పెట్టాలి. కలిసికట్టుగా పనిచేయాలి.

**ప్రజాస్వామ్యం జీవన విధానం**

ఇథియోపియాలోని కీలక రంగాల్లో భారతీయ కంపెనీలు 5 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడి పెట్టాయి. దీంతో స్థానికంగా 75 వేల ఉద్యోగాల సృష్టి జరిగింది. మన భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఆ దశగానే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించాం. దీనివల్ల టెక్నాలజీ, నూతన ఆవిష్కరణలు, మైనింగ్, క్లీన్ ఎనర్జీ, ఆహార భద్రత వంటి రంగాల్లో రెండుదేశాల బంధం బలపడుతుంది. మన ఆర్థిక వ్యవస్థలకు మేలు జరుగుతుంది. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల్లో మేము సాధించిన నైపుణ్యాలు, అనుభవాన్ని ఇథియోపియాతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. భారత్, ఇథియోపియాలు నిఖార్సైన ప్రజాస్వామ్య దేశాలు. ప్రజాస్వామ్యం మన జీవన విధానం. ఇదొక ప్రయాణం. తేనీరు అంటే నాకు ఇష్టం. ఇథియోపియన్ కాఫీ, ఇండియన్ టీ తరహాలోనే మన స్నేహం చక్కటి పరిమళాలు వెదజల్లుతోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత ఇథియోపియా ఎంపీలు మోదీకి 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. పలువురు మంత్రులు, ఎంపీలతో మోదీ మాట్లాడారు. 'ఏక్ పేడ్ మా కే నామ్ పే' కార్యక్రమంలో భాగంగా మోదీ ఇథియోపియా పార్లమెంట్ ప్రాంగణంలో మొక్క నాటారు.

**మోదీకి అత్యున్నత పౌర పురస్కారం**

ఇథియోపియా ప్రభుత్వం భారత ప్రధాని మోదీకి తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'నిశాన్ ఆఫ్ ఇథియోపియా'ను ప్రదానం చేసింది. ఈ పురస్కారం అందుకున్న మొట్టమొదటి విదేశీ నాయకుడు మోదీ కావడం గమనార్హం. ఆయనను ఇప్పటిదాకా ప్రపంచవ్యాప్తంగా 28 దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించాయి.

**మంత్రముగ్ధులను చేసిన 'వందేమాతరం'**

ప్రధాని మోదీ గౌరవార్థం ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ అలీ మంగళవారం ప్రత్యేక విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గురు ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం'ను శ్రుతిబద్ధంగా ఆలపించారు. ప్రధాని మోదీ సహా భారత ప్రతినిధులు ముగ్ధులయ్యారు. చప్పట్లతో అభినందించారు. ఇథియోపియా గాయకుల ఆలాపన తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రశంసిస్తూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. సంబంధిత వీడియోను సైతం షేర్ చేశారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సమయంలోనే ఈ గీతాన్ని ఇథియోపియా గాయకుల నోటి వెంట వినడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# బీమా రంగంలో 100% ఎఫ్‌డీఐలకు గ్రీన్‌సిగ్నల్



న్యూఢిల్లీ, డిసెంబరు 18 : దేశంలో బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100 శాతం వరకు అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సబ్‌కా బీమా సబ్‌కా రక్షా (బీమా చట్టాల సవరణ) బిల్లు-2025'కు పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. మంగళవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు, బుధవారం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ప్రస్తుతం బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉండగా, ఈ బిల్లుతో ఆ పరిమితిని పూర్తిగా ఎత్తివేశారు. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్షం ప్రతిపాదించిన పలు సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. బిల్లును మరింత లోతుగా పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీకి పంపించాలని విపక్ష సభ్యులు కోరినా, ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చర్చకు సమాధానమిచ్చారు. బీమా రంగంలో మరిన్ని సానుకూల మార్పులు తీసుకువచ్చి ప్రజలకు విస్తృత రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇప్పటికే అనేక కీలక సంస్కరణలు అమలు చేశామని గుర్తుచేశారు. ప్రజలకు, వ్యాపారాలకు, వ్యవసాయ రంగానికి బీమా రక్షణ విస్తరిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. 100 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతితో విదేశీ బీమా కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. దీని వల్ల రంగంలో పోటీ పెరిగి, కొత్త తరహా పాలసీలు అందుబాటులోకి వస్తాయని, ప్రీమియం తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. బీమా కవరేజీ విస్తరించడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆమె వివరించారు. విదేశీ పెట్టుబడులతో బీమా రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, దీని ప్రయోజనాలు సామాన్య ప్రజల వరకు చేరతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## తెలంగాణలో చలి పంజా.. సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు

**రాష్ట్రాన్ని వణికిస్తున్న తీవ్రమైన చలి**

**సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత**



తెలంగాణ రాష్ట్రాన్ని చలిపులి వణికిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు గజగజలాడుతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలం చలి గుప్పిట్లో చిక్కుకుంది. బుధవారం ఉదయం ఇక్కడ అత్యల్పంగా 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గత పదిహేను రోజులుగా ఇక్కడ సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలే నమోదవుతుండటం గమనార్హం. సాధారణంగా ఏటా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సిద్దిపేట జిల్లా పోతిరెడ్డి పేటలో 9.2 డిగ్రీలు, మెదక్ జిల్లా దామరంచలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు దేశవ్యాప్తంగా పొగమంచు ప్రభావం తీవ్రంగా ఉంది. తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు పొగమంచు కమ్మేయడంతో ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పలు నగరాల్లో జనజీవనం స్తంభిస్తోంది. అధిక పీడనం, బలహీనమైన వెస్టర్న్ డిస్టర్బెన్స్ కారణంగా పొగమంచు కురుస్తోందని వాతావరణ నిపుణులు తెలిపారు. చలి తీవ్రత రైల్వే ప్రయాణాలపై కూడా ప్రభావం చూపుతోంది.



## కాలుష్యంపై ఢిల్లీ ఉక్కుపాదం.. నేటి నుంచి కొత్త నిబంధనలు

**ఢిల్లీలోకి బీఎస్-6 ఇంజిన్ లేని వాహనాల ప్రవేశంపై నిషేధం**

**పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ నిలిపివేత**

**పొరుగు నగరాల నుంచి వచ్చే 12 లక్షల వాహనాలపై ప్రభావం**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) స్టేజ్-4 ఆంక్షల్లో భాగంగా బీఎస్-6 ప్రమాణాలు లేని ఇంజిన్ వాహనాలు గురువారం నుంచి ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది. అంతేకాకుండా, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఢిల్లీ సరిహద్దు నగరాలైన గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్, నోయిడా నుంచి రోజూ రాకపోకలు సాగించే సుమారు 12 లక్షల వాహనాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ఇందులో ఘజియాబాద్ నుంచి 5.5 లక్షలు, నోయిడా నుంచి 4 లక్షలు, గురుగావ్ నుంచి 2 లక్షల వాహనాలు ఉన్నట్లు అంచనా. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం 126 చెక్‌పోస్టుల వద్ద 580 మంది పోలీసు సిబ్బందిని, 37 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించింది. పెట్రోల్ బంకుల వద్ద పీయూసీ నిబంధనను పర్యవేక్షించేందుకు రవాణా, మున్సిపల్, ఆహార శాఖల అధికారులను నియమించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా పీయూసీ లేని వాహనాలను సులభంగా గుర్తించనున్నారు. శీతాకాలంలో ఢిల్లీ కాలుష్యంలో వాహనాల వాటా 25 శాతం వరకు ఉంటోందని అధ్యయనాలు తేల్చడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఢిల్లీలో ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యక్ష తరగతులను నిలిపివేయగా, కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో పనిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, బుధవారం సాయంత్రం ఢిల్లీ గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 334గా 'చాలా పేలవం' కేటగిరీలో నమోదైంది. ఇదే అంశంపై ఇవాళ లోక్‌సభలో చర్చ జరగనుండగా, కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇవ్వనున్నారు.



## ఫిరాయింపు కేసుల్లో ఐదుగురు ఎమ్మెల్యేలకు ఊరట

కారణంతో పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను శాసనసభ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహాచార్యులు తెలిపారు. ఈ నిర్ణయంతో డాక్టర్ తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి ఊరట లభించింది. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, డాక్టర్ సంజయ్ కేసులపై స్పీకర్ ఇంకా నిర్ణయం ప్రకటించకపోవడంతో వారి భవితపై సస్పెన్స్ కొనసాగుతోంది. స్పీకర్ చైర్మన్‌గా వ్యవహరించిన ట్రిబ్యునల్ ఇరు పక్షాల వాదనలు పూర్తిగా విన్న అనంతరం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్, ఫిరాయింపుల నిరోధక చట్ట నిబంధనల మేరకు విచారణ జరిపినట్లు స్పీకర్ తెలిపారు. పిటిషన్లలో పేర్కొన్న అంశాలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని బీఆర్‌ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు బహిరంగంగా కాంగ్రెస్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నప్పటికీ పిటిషన్లను డిస్మిస్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు ప్రకటించారు. ఇక స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ నోటీసులకు స్పందిస్తూ తాను ఇప్పటికీ బీఆర్‌ఎస్ సభ్యుడినేనని లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఆయన సమాధానంపై ఈ నెల 19లోగా అభ్యంతరాలు తెలపాలని స్పీకర్ గడువు విధించినట్లు సమాచారం. మిగిలిన మూడు కేసులపై గురువారం నిర్ణయం వెలువడే అవకాశముందని అసెంబ్లీ వర్గాలు వెల్లడించాయి.

## పల్లె ప్రజల తీర్పు.. కాంగ్రెస్ పతనానికి నాంది!

హెచ్చరిక గంటగా అభివర్ణించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని, హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేశారని కేటీఆర్ ఆరోపించారు. పచ్చని పల్లెల్లో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించి, హింసా వాతావరణాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ కాంగ్రెస్‌కు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ తీర్పు తర్వాత రానున్న ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మరింత పతనం తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగం, బల ప్రయోగం, రాజకీయ హింసను ఎదుర్కొంటూ ప్రజల తరఫున పోరాడిన బీఆర్‌ఎస్ పార్టీకి పల్లె ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. ఇది సామాన్య విజయం కాదని, చరిత్రలో నిలిచిపోయే పోరాటమని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో సైనికుల్లా పోరాడిన ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్తకు సలాం చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు. తమ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. కాగా, బుధవారం రాత్రి తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు.

## మూడో విడతలో 85.77% పోలింగ్

ఓటర్లు ఉండగా, 43.37 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాల వారీగా చూస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 92.56 శాతం పోలింగ్ నమోదైంది. మెదక్, సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ జిల్లాలు అధిక పోలింగ్ నమోదైన జిల్లాల జాబితాలో నిలిచాయి. వలసలు ఎక్కువగా ఉండే నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. అత్యల్పంగా నిజామాబాద్‌లో 76.45 శాతం ఓటింగ్ జరిగింది. మూడు విడతల పోలింగ్‌లో కొన్ని చోట్ల స్వల్ప ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, మొత్తం మీద ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విడతలో 3,547 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించారు. మూడో విడత పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదిని, సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి కలిసి వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వచ్చే ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ టెక్నాలజీని మరింత విస్తృతంగా వినియోగించి ఎన్నికలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తామని సీఎస్ తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన జిల్లా కలెక్టర్లు, అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు.



## శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు రాష్ట్రపతి

హైదరాబాద్: శీతాకాల విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఆమెకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి శీతాకాల పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు. డిసెంబరు 17 నుంచి 22 వరకు హకీంపేట, బోలారం, అల్వాల్, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల మళ్లింపులు అమలు చేయనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ నెల 19న ఉదయం 11 గంటలకు జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు. సదస్సుకు దేశవ్యాప్తంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రతినిధులు హాజరుకానున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కోతుల బెడద నివారణకు ప్రత్యేక బృందాలను నియమించాలని, తేనెటీగల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

# సంపాదకీయం

## జాతి నిర్మాణ స్ఫూర్తినివ్వని సంవాదాలు

'వందేమాతరం ఒక గీతం కాదు. జాతి నిర్మాణంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించేలా ప్రజలను పురిగొలిపే చైతన్య శక్తి అది. ఆత్మనిర్భర్ భారత్ కలను సాధించేందుకు ఆ గీతం ఎనలేని ప్రేరణ కలిగిస్తుంది..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. 'వందే మాతరం భారతదేశ ఆత్మ. ప్రతి భారతీయుడు దాన్ని సగర్వంగా గానం చేస్తాడు..' అని కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ అన్నారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ప్రతి రోజూ ఉభయ సభలు గందరగోళం మధ్య వాయిదా పడుతున్న తరుణంలో స్వాతంత్ర్యోద్యమంలో భారతీయులను ఉత్తేజపరిచి, అమర త్యాగాలకు స్ఫూర్తి కలిగించిన బంకించంద్రుని అజరామర గీతంపై పార్లమెంటులో చర్చ జరగడం ఒక సంతోషకరమైన పరిణామం.ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ శీతాకాల సమావేశాలను తొలి రెండు రోజులు అడ్డుకున్నాయి. ఆ తర్వాత వందేమాతరంపై ప్రతిపక్షాలు చర్చకు అంగీకరించినందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం ఎన్నికల సంస్కరణలపై రెండు రోజుల పాటు చర్చకు ఆమోదించింది. ఆ విధంగా 'సర్'పై విపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఇరు పక్షాలకు చెందిన నాయకులు వాడిగా, వేడిగా చర్చలు జరపడం పార్లమెంటు పట్ల ప్రజల ఆసక్తిని పెంచిందనే భావించాలి. పార్లమెంటు అనేదే చర్చలకు వేదిక. ప్రభుత్వం తలుచుకుంటే పార్లమెంటులో చర్చలు జరిగేందుకు ఆస్కారం ఉన్నదని ఈ సమావేశాలు నిరూపించాయి. వందేమాతరంపై చర్చ జరగడం వల్ల తమకు ప్రయోజనం ఉంటుందని బీజేపీ అగ్రనేతలు భావించడమే ఇందుకు కారణం.

ఈ చర్చల ప్రమాణాలు మాత్రం అంత గొప్పగా ఏమీ లేవు. వందేమాతరం ప్రాధాన్యాన్ని ఈ దేశంలో అన్ని రాజకీయ పార్టీలు గుర్తించినందువల్ల దాని ఘనతను కీర్తిస్తూ ప్రజలకు కలిసికట్టుగా ఒక స్ఫూర్తిని కలిగించేందుకు ఆరోగ్యకరమైన చర్చ జరగాలని ప్రభుత్వం భావించినట్లు కనపడలేదు. ఉభయ సభలు వందేమాతరం స్ఫూర్తితో దేశం ఏ విధంగా పయనించాలన్న విషయమై ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి ఉంటే ఆ గీతాన్ని తగిన విధంగా గౌరవించినట్లుండేది. ఇరుపక్షాల నేతలు వందేమాతరం గీత ప్రాశస్త్యాన్ని వివరిస్తూనే ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ముస్లింలను బుజ్జగించేందుకు ఈ గీతాన్ని కుదించివేశారని బీజేపీ విమర్శిస్తే, బెంగాల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హిందూ, ముస్లిం విద్వేషాలను రెచ్చగొట్టేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ విమర్శించింది. బహిరంగసభల్లో ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకున్నట్లుగా వందేమాతరం వంటి ప్రభావశీల గీతంపై రాజకీయ చర్చ జరగడం విషాదకరం. ఆ జాతీయ గీతంపై ఆర్‌ఎస్‌ఎస్ నేత రాంమాధవ్ రాసిన ఒక వ్యాసంలో పాకిస్థాన్‌ను లౌకిక దేశంగా రూపొందించడంలో జిన్నా విఫలమయ్యారని, అయితే హిందూ, ముస్లింలు పరస్పరం సౌభ్రాతృత్వంతో సహజీవనం చేసే దేశాన్ని నిర్మించడంలో గాంధీ విజయవంతం అయ్యారా లేదా మనం ప్రశ్నించుకోవాలని ఆయన అన్నారు. అత్యంత బలహీనులకు కూడా అత్యంత బలవంతులైన వారికి ఉండే శక్తి లభించాలని గాంధీజీ ఆశించినట్లు ఆయన పేర్కొన్నారు. మరిఅ లాంటి పరిస్థితులు మన దేశంలో ఉన్నాయా? ప్రధానమంత్రి అన్నట్లు వందేమాతరం గీతం స్ఫూర్తితో ప్రతి భారతీయుడూ కృషి చేసి ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశం పయనించేలా చేస్తే మంచి పరిణామమే. అయితే వందేమాతరం ప్రభావం ఇవాళ దేశంలో అన్ని రంగాల్లో చూపే అవకాశం ఉన్నదా అన్నది చర్చనీయాంశం. గత కొన్ని నెలలుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశాన్ని అనేక రకాలుగా అవమానిస్తున్నారు. సరిహద్దుల్లో అలజడి సృష్టిస్తున్న చైనా అవకాశం లభించినప్పుడల్లా అరుణాచల్‌ప్రదేశ్‌ను వివాదాస్పద ప్రదేశంగా చిత్రిస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని నిలిపివేయలేదు. భారతదేశానికి విశ్వగురు స్థానం లభించేందుకు మోదీ తీవ్ర కృషి చేసినప్పటికీ ఇవాళ విదేశాంగ విధానం అనేక అగ్నిపరీక్షల నెదుర్కొంటూ చరిత్ర మలుపులో దిక్కుతోచని స్థితిలో ఉన్నది. దక్షిణాఫ్రికాలో జరిగిన జీ-20 సమావేశాలకు అమెరికా, చైనా, రష్యా, సౌదీ అరేబియా హాజరు కాలేదు. ప్రపంచ రాజకీయాలు బహుళ ధ్రువంగా మారాలంటే గ్లోబల్ సౌత్‌కు నాయకత్వం వహించే దిశగా భారత్ పావులు కదపాల్సి ఉన్నది. విషాదకరమైన విషయం ఏమంటే స్టార్టప్‌లను ఎంతగా ప్రోత్సహించినప్పటికీ , వాటిలో చాలా భాగం నిధుల లోటుతో మూతపడుతున్నాయి.

-ఎడిటర్

## మరో 7 దేశాల పర్యాటకులపై అమెరికా నిషేధం!

వివిధ దేశాలపై విధిస్తున్న పర్యాటక నిషేధాన్ని అమెరికా ప్రభుత్వం తాజాగా విస్తరించింది. ఈ జాబితాలో కొత్తగా మరో 7 దేశాలను చేర్చింది. జనవరి 1 నుంచి ఈ నిషేధాజ్ఞలు అమల్లోకి రానున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం పర్యాటక నిషేధాన్ని మరికొన్ని దేశాలకు విస్తరించారు. మరో 7 దేశాల వారు అమెరికాకు రాకూడదంటూ నిషేధాజ్ఞలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజాభద్రత, వీసా ఉల్లంఘనలు తదితర కారణాలతో ఈ నిషేధం విధిస్తున్నట్టు తెలిపారు. బర్కినో ఫాసో, మాలీ, నైజర్, సౌత్ సుడాన్, సిరియా, లావోస్, సియేరా లియోన్‌పై విధించిన ఈ ఆంక్షలు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. పాలస్తీనా అథారిటీ జారీ చేసిన డాక్యుమెంట్స్ ఉన్న వారికి కూడా ఈ నిషేధం వర్తిస్తుంది. వీటితో పాటు మరో 11 దేశాలకు పాక్షిక నిషేధాన్ని అమెరికా ప్రభుత్వం విధించింది. అయితే, ఈ ఆంక్షల నుంచి తుర్క్‌మెనిస్థాన్‌కు మాత్రమే స్వల్ప ఊరట లభించింది. తుర్క్‌మెనిస్థాన్ పౌరులకు వలసేతర వీసాల జారీపై గతంలో విధించిన నిషేధాన్ని ట్రంప్ ప్రభుత్వం తాజాగా తొలగించింది.పర్యాటక నిషేధాల విస్తరణను అమెరికా ప్రభుత్వం సమర్థించుకుంది. ఆయా దేశాల్లో పెరుగుతున్న ఉగ్రవాదం, అంతర్గత కుమ్ములాటలు, వీసా నిబంధనల ఉల్లంఘనలే నిషేధాజ్ఞలకు కారణమని పేర్కొంది.

# అమెరికాలోని భారతీయులకు గుడ్‌న్యూస్..

## ఇక పాస్‌పోర్ట్, వీసాలకు పరుగులు అక్కర్లేదు.. ఎందుకంటే?



అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు, ముఖ్యంగా లాస్ ఏంజిల్స్ ప్రాంతంలో ఉండేవారికి ఇదో శుభవార్తనే చెప్పొచ్చు. ఎందుకంటే భారత ప్రభుత్వం అమెరికాలోని భారతీయ డయాస్పోరాకు కాన్సులర్ సేవలను మరింత సులభతరం చేయడానికి కొత్త చొరవలు తీసుకుంటోంది. డిసెంబర్ 15, 2025 నుండి లాస్ ఏంజిల్స్‌లో కొత్త ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ ప్రారంభమైంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు, ముఖ్యంగా లాస్ ఏంజిల్స్ ప్రాంతంలో ఉండేవారికి నిజంగా ఇదో శుభవార్తే.. అవును పాస్‌పోర్ట్‌లు, వీసాలు, దరఖాస్తులతో సహా వివిధ కాన్సులర్ సేవల కోసం ఇకపై మీరు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే డిసెంబర్ 15, 2025 నుండి లాస్ ఏంజిల్స్‌లోనే కొత్త ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ ప్రారంభమైంది. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ కొత్త కేంద్రాన్ని గ్లోబల్ నిర్వహిస్తుంది. దీంతో దక్షిణ కాలిఫోర్నియా, ఆస్పా ప్రాంతాలలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. డౌన్‌టౌన్ లాస్ ఏంజిల్స్‌లోని 800 ఫిగ్యురోవా స్ట్రీట్, సూట్ 1210, లాస్ ఏంజిల్స్, %జూా% 90017 వద్ద ఈ కొత్త ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రం సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు పనిచేస్తుంది. ఇక్కడ మరో ప్రత్యేక విషయం ఏమిటంటే, దరఖాస్తుదారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, శనివారాల్లో కూడా ఇక్కడ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ఇది శ్రామిక ప్రజలకు గొప్ప ఉపశమనం కలిగించే నిర్ణయం లాస్ ఏంజెల్స్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ ప్రవాస భారతీయులకు దాదాపు అన్ని ముఖ్యమైన కాన్సులర్ సేవలను అందిస్తుంది, కాబట్టి రకారకాల సేవల కోసం మీరు అనేక కార్యాలయాలను చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఈ ఒక్క సెంటర్ వస్తే చాలా అన్ని పనులు ఇక్కడే చేసుకోవచ్చు. కాబట్టి ఇక్కడ ఎలాంటి సేవలు అందుబాటులో ఉన్నాయో చూద్దాం.ఈ చొరవతో అమెరికాలోని భారతీయులు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లకుండా, స్థానికంగానే ఈ సేవలను సులభంగా పొందవచ్చు. ఇది సమయం, డబ్బు ఆదా చేసి, ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా చేస్తుందని పేర్కొంది. ఈ కేంద్రం లాస్ ఏంజిల్స్, చుట్టుపక్కల రాష్ట్రాలలో నివసిస్తున్న భారతీయులకు వన్-స్టాప్ పరిష్కారంగా మారనుంది. మొత్తంమీద, ఈ చర్య నివసిస్తున్న భారతీయులకు ఒక ప్రధాన సౌలభ్యంగా ప్రభుత్వం తీసుకున్న సానుకూల చొరవగా పరిగణించబడుతుంది. దీని గురించి మరిన్ని వివరాల కోసం గ్లోబల్ వెబ్‌సైట్ లేదా లాస్ ఏంజిల్స్ ఇండియా కాన్సులేట్ అధికారిక సైట్‌ను సందర్శించండి.

## ఇకపై ఇష్టమొచ్చిన పోస్ట్ పెడితే కుదరదు.. సోషల్ మీడియా, OTT ప్లాట్‌ఫామ్‌లపై సర్కార్ సీరియస్!

తప్పుడు సమాచారం, అశ్లీలత, సైబర్ నేరాలను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోషల్ మీడియా, ప్లాట్‌ఫారమ్‌లపై కఠినమైన జవాబుదారీతనాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. సురక్షితమైన, నమ్మదగిన, జవాబుదారీ ఇంటర్నెట్‌ను ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత కోసం సృష్టించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. చట్టం 2000, నియమాలు 2021, భారతీయ శిక్షాస్మృతి ప్రకారం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.తప్పుడు సమాచారం, అశ్లీలత, సైబర్ నేరాలను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోషల్ మీడియా, ప్లాట్‌ఫారమ్‌లపై కఠినమైన జవాబుదారీతనాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. సురక్షితమైన, నమ్మదగిన, జవాబుదారీ ఇంటర్నెట్‌ను ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత కోసం సృష్టించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. చట్టం 2000, నియమాలు 2021, భారతీయ శిక్షాస్మృతి ప్రకారం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. నిబంధనలను పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కేంద్రం ప్రభుత్వం స్పష్టం చేసింది. భారతదేశంలో బహిరంగ, సురక్షితమైన, విశ్వసనీయమైన సమాచారం అందించడమే తన విధానాల లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ విధానం ప్రత్యేకంగా మహిళలు, పిల్లలను ఆన్‌లైన్ హాని నుండి రక్షించడంపై దృష్టి పెడుతోంది. ఇంటర్నెట్‌లో చట్టవిరుద్ధమైన, అశ్లీలమైన లేదా తప్పుదారి పట్టించే కంటెంట్ ప్రసారం కాకుండా చూసుకోవడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా చట్టపరమైన, పరిపాలనా స్థాయిలో చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఐటీ చట్టం 2000 మరియు ఐటీ నియమాలు 2021 డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతలను నిర్వచిస్తాయి. ఈ చట్టాలు అశ్లీల కంటెంట్, గోప్యతా ఉల్లంఘనలు, సైబర్ నేరాలకు శిక్షను అందిస్తాయి. పోలీసులకు దర్యాప్తు, శోధన, అరెస్టు చేయడానికి కూడా అధికారం ఉంది. ఐటీ నియమాలు 2021 చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను బ్లాక్ చేయడం, తొలగించడం కంపెనీలను స్పష్టంగా ఆదేశిస్తుంది. ఐటీ రూల్స్ 2021 ప్రకారం, ఏదైనా చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను కోర్టు లేదా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత సమయ వ్యవధిలోపు తొలగించాలి. గోప్యతా సమస్యలు, నకిలీ గుర్తింపులు లేదా నగ్నత్వంతో కూడిన కంటెంట్‌ను 24 గంటల్లోపు తొలగించాలి. ప్రతి ప్లాట్‌ఫామ్ ఒక గ్రీవెన్స్ ఆఫీసర్‌ను నియమించి, 72 గంటల్లోపు ఫిర్యాదులను పరిష్కరించాలి. ప్లాట్‌ఫామ్ అలా చేయడంలో విఫలమైతే, వినియోగదారులు గ్రీవెన్స్ అప్పీలేట్ కమిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. భారతదేశంలో 5 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ముఖ్యమైన సోషల్ మీడియా మధ్యవర్తులుగా పరిగణిస్తారు. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లు భారతదేశంలో స్థానిక అధికారులను నియమించడం, సమ్మతి నివేదికలను జారీ చేయడం, చట్ట అమలు సంస్థలతో సహకరించడం అవసరం. తీవ్రమైన సందర్భాల్లో, వారు పంపినవారిని గుర్తించడంలో కూడా సహాయం చేయాలి. ఈ నియమాలను పాటించడంలో విఫలమైతే ఐటీ చట్టం కింద చట్టపరమైన రక్షణలను కోల్పోతారు. ఐటీ రూల్స్ 2021లోని పార్ట్- ప్లాట్‌ఫారమ్‌ల కోసం నీతి నియమావళిని అమలు చేస్తుంది. ప్లాట్‌ఫారమ్‌లు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రదర్శించడానికి అనుమతి లేదు. అశ్లీల కంటెంట్‌ను ప్రదర్శించారనే ఆరోపణలతో ప్రభుత్వం ఇప్పటివరకు భారతదేశంలో 43 ప్లాట్‌ఫారమ్‌లను బ్లాక్ చేసింది. ఈ సమాచారాన్ని సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లోక్‌సభలో అందించారు. ప్రభుత్వం రంగాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం సురక్షితమైన, విశ్వసనీయమైన, జవాబుదారీ ఇంటర్నెట్ అందించడమే ప్రధాన లక్ష్యం. మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక ప్రాధాన్యత. ఐటీ చట్టం 2000, ఐటీ నిబంధనలు 2021 ప్రకారం, అశ్లీల, తప్పుదారి పట్టించే చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కంటెంట్‌పై కఠిన చర్యలు. అశ్లీల, ద్వేషపూరిత, తప్పుదారి పట్టించే కంటెంట్‌ను హోస్ట్ చేయడం లేదా షేర్ చేయడం ఆపడం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు ఇకపై తప్పనిసరి.డీప్‌ఫేక్‌లు, జనరేటెడ్ నకిలీ గుర్తింపులు, వేషధారణ కంటెంట్ స్పష్టంగా నిషేధించింది. నిర్ణీత కాలపరిమితిలోపు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తొలగించడం ఇప్పుడు కోర్టు లేదా ప్రభుత్వ ఆదేశాలపై చట్టపరమైన బాధ్యత.అశ్లీలం, గోప్యతా ఉల్లంఘన, నకిలీ గుర్తింపుకు సంబంధించిన కంటెంట్‌ను 24 గంటల్లోపు తొలగించడం తప్పనిసరి.ప్రతి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఒక ఫిర్యాదు అధికారిని నియమించాలి. ఫిర్యాదును 72 గంటల్లోగా పరిష్కరించడం తప్పనిసరి.50 లక్షల కంటే ఎక్కువ మంది వినియోగదారులు ఉన్న ప్లాట్‌ఫామ్‌లకు భారతదేశంలో స్థానిక అధికారులను నియమించి, సమ్మతి నివేదికలను జారీ చేయాలి.తీవ్రమైన నేరాలకు సంబంధించిన సందేశాల మూలకర్తను గుర్తించడంలో సోషల్ మీడియా కంపెనీలు దర్యాప్తు సంస్థలకు సహాయం చేయాలి. ప్లాట్‌ఫారమ్‌లు కూడా నీతి నియమావళిని పాటించాల్సి ఉంటుంది. చట్టానికి విరుద్ధమైన కంటెంట్‌ను చూపిస్తే భారతదేశంలో ఆ ప్లాట్‌ఫారమ్‌ను బ్లాక్ చేయవచ్చు.




## కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుంది

-కొలను హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిహెచ్‌ఎంసి ద్వారా నిధులు మంజూరు కావడం సందర్భంగా బుధవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి రాజీవ్ గృహ కల్ప పరిధిలోని బ్లాక్ నంబర్లు 90, 96,80, 85,70, 78,65 ,70, 40, 51, 49 ,54, లో పోచమ్మ గుడి వరకు ప్రాంతాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.., సూరారం కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి జిహెచ్‌ఎంసి పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినందుకుఐటీ మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.



## క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా జెస్సి పాల్

-అభినందనలు తెలిపిన కొలను హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:** క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా జెస్సి పాల్ నియామకం అభినందనీయం అని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిలకు తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కె జెస్సి పాల్ ని నియమించిన సందర్భంగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.



పాలకుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని విజయ నాగన్న 435 మెజారిటీతో ఘన విజయం
జనగామ జిల్లా, ప్రజాజ్వాల

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక మంగళవారం సూరారం కాలనీ లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత కార్యవర్గాన్నే కొనసాగిస్తూ అనారోగ్యంతో సంఘ కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొనలేక పోతున్న సభ్యుల స్థానంలో సంఘకార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్న సభ్యులకు కార్యవర్గంలో స్థానం కల్పించినట్టు గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ పరిష్ఠత, విస్తరణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన సలహా దారునిగా సర్వేపల్లి రమేష్ కుమార్, గౌరవ సలహా దారులుగా రామదాసు పరశురామ శర్మ, హనుమంతరాయ శర్మ, ఉపాధ్యక్షులుగా శ్రీరామశర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, ప్రధానకార్యదర్శిగా నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులుగా పురోహితుల హరిరాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, ప్రచార కార్యదర్శులుగా రాచపూడి ప్రభాకర్ శర్మ, కోడూరి జగదీష్ శర్మ, కోశాధికారిగా రుద్రావఝ్జల సంజీవరావు, ప్రాంతీయ కార్యదర్శులుగా వెంకటేశంగారి రాధాకృష్ణ, రామడుగు రామకృష్ణ శాస్త్రి, అచ్యుతుని ఫణీంద్ర, కనుపర్తి సాయిరాం, కార్యవర్గ సభ్యులుగా దుర్గా నాగమోహన్ ఆదూరి, శివభాస్కర్, గీర్లపల్లి సాయి భరత్ రామ్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గ సభ్యురాళ్ళుగా నందూరి మాలతి, రుద్రావఝ్జల సుబ్బలక్ష్మి, సింహాచలం గీత, గడ్డం రుచిత, పుత్రేవు హైమ, రాచపూడి శ్రావణి, బండి సూర్య సుందరి, గంటి సునీతలను ఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు తెలిపారు.

# అహంకారంపై ఆత్మగౌరవానిదే విజయం

**-కొండాపూర్ గ్రామాభివృద్ధే ధ్యేయం**

**-ఘన విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం కిరణ్ కుమార్**







**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
అహంకారం పై ఆత్మగౌరవానిదే అంతిమ విజయం అని, కొండాపూర్ గ్రామాభివృద్ధే ధ్యేయం అని బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తుది విడత ఎన్నికల ఫలితాలలో ఘన విజయం సాధించిన గడ్డం కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం జరిగిన తుది విడత ఎన్నికల ఫలితాలలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం కిరణ్ కుమార్ సమీప కాంగ్రెస్ బలపరిచిన ప్రత్యర్థి పై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహంకారానికి ఆత్మ గౌరవానికి జరిగిన పోరులో కొండాపూర్ గ్రామంలో ప్రజలు ఆత్మ గౌరవానికి మద్దతుగా నిలిచి తనను సర్పంచ్ గా గెలిపించారు అని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కారం, గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని తన విజయానికి సహకరించిన గ్రామంలో పెద్దలు విద్యావంతులు అందరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు.

# స్పీకర్ తమ బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మరో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశం తీవ్రంగా తప్పు పట్టారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రిబ్యునల్ చైర్మన్ గా వ్యవహరించే స్పీకర్ రాజ్యాంగానికి, చట్టానికి లోబడి విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలి. కానీ వారు బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు.పార్టీ ఫిరాయింపులను బాహాటంగానే ప్రోత్సహిస్తూనే ఈ తీర్పు వచ్చింది. ముఖ్యమంత్రి పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో అనుసరిస్తున్న వైఖరే, ట్రిబ్యునల్ చైర్మన్ గా వ్యవహరించిన స్పీకర్ తెలియజేయడం జరిగింది. కాబట్టి ఇది పూర్తిగా రాజ్యాంగానికి విరుద్ధంగా వచ్చిన తీర్పుగా ప్రజలందరు భావిస్తున్నారు. నవ్వుకుంటున్నారు. వ్యవస్థలపై ఉన్న నమ్మకం పూర్తిగా సన్నగిల్లెలా ఈ నిర్ణయం ఉంది. ఇంత బాహాటంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసుకుంటూ కనబడిన కనబడనట్టు వ్యవహరించడం బాధాకరమైన విషయం. ఈ తీర్పుపై అన్ని విధాలుగా న్యాయపోరాటానికి టిఆర్ఎస్ పార్టీ సంసిద్ధంగా ఉంది. సుప్రీంకోర్టు చివాట్లు పెట్టి ఆ చివాట్లు కూడా ఈ స్థాయిలో పోయిందంటే నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలి నిర్ణయించుకున్నారు అని వార్నింగ్ ఇచ్చే స్థాయిలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసేదాకా పోయింది. ఫిరాయింపులతో సస్పెన్షన్కు అర్హులైన ఎమ్మెల్యేలు ఎవరైతే ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కడియం శ్రీహరి, దానం నాగేందర్ ల పార్టీ ఫిరాయింపులపై నోటీసులు ఇచ్చి వివరణ కోరిన ఎటువంటి ఉలుకు పలుకూ లేదు. కాలయాపన చేస్తున్నారు. అది అలాగే పెండింగ్లో పెట్టారు. ఐదుగురు ఎమ్మెల్యేల సస్పెన్షన్ పిటిషన్ను డిస్మిస్ చేస్తూ ఒక్కొక్కరికి అఫ్ నిమిషం చొప్పున చిన్నగా చదివి తీర్పు వెలువరించారు. ఈ తీర్పులో స్పష్టత లేదు. ఇంతకు ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు ఏ పార్టీ తరపున కంటిన్యూ అవుతారో స్పష్టంగా చెప్పలేదు. పిటిషన్ జడ్జిమెంట్ కాపీలను మా చేతికి ఇవ్వలేదు. అడిగితే ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని చెప్పారు. ఎప్పుడు చేస్తారో స్పష్టంగా చెప్పలేదు. అసెంబ్లీ రూల్స్ ప్రకారం పిటిషనర్లుగా మాకు, మా అడ్వకేట్లకు చేతికి జడ్జిమెంట్ కాపీలను ఇవ్వాలి.జడ్జిమెంట్ కాపీలను ఇవ్వకపోవడంపై అసలు జడ్జిమెంట్ రాసిర్ర. రాస్తే కాపీ ఇవ్వడానికి ఎందుకు వెనక్కి పోయారు. ఏ ఏ అంశాలను ప్రాతిపదికన తీసుకొని నా పిటీషన్లను డిస్మిస్ చేశారో తెలియజేయాలి.ఈ ఫిరాయింపుల ఎమ్మెల్యేలు రేపటి నుంచి నియోజకవర్గంలో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతారు.మాది ప్రజా పాలన అంటూ విరవేగుతున్న ముఖ్యమంత్రి దమ్ము, ధైర్యం ఉంటే ఉప ఎన్నికలకు రండి. పార్టీ ఫిరాయించిన 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల పరిస్థితి అయోమయంగా ఉంది. ముందు పోతే నుయ్యి, వెనుక పోతే గొయ్యిలా ఉంది. మిగతా ఐదుగురిపై కూడా తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. వ్యవస్థలను సీఎం గారు ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతుంది.ఎమ్మెల్యేల ఫిరాయింపుపై స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో న్యాయ పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.

# జీడిమెట్ల డివిజన్‌లో జీడిమెట్ల గ్రామం చేర్చాలి

**-డిసిసి ఉపాధ్యక్షుడు ధమ్మని శ్రవణ్ కుమార్**



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
గ్రేటర్ హైదరాబాద్ డివిజన్ల విభజనలో భాగంగా 132వ డివిజన్ రెండు డివిజన్లు కింద మార్చడానికి జీడిమెట్ల పేరుగల డివిజన్లో జీడిమెట్ల గ్రామం లేకపోవడం సరికాదని మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం డివిజన్ విభజన సవరణలో జీడిమెట్ల డివిజన్లో జీడిమెట్ల గ్రామాన్ని కలిపి నూతనంగా ఏర్పడ్డ సుచిత్ర డివిజన్ పేరును గతంలో కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ ఏర్పడిన తరుణంలో ఐదు గ్రామపంచాయతీలలో ఒకటైన పూర్వ గ్రామపంచాయతీ గా ఉన్న రెవిన్యూ గ్రామం పేట్ బషీరాబాద్ ను నూతన డివిజన్ గా మార్చాలని, ప్రస్తుత సుచిత్ర డివిజన్లో ఉన్న కుతుబుల్లాపూర్ గ్రామమును కుత్బుల్లాపూర్ గ్రామానికి ఆనుకొని ఉన్న ప్రస్తుత కుత్బుల్లాపూర్ డివిజన్లో కలుపుకోవాలి అని పై అంశాలన్నీ పరిపాలన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన చర్య తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నరసింహులుకి మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల గ్రామ పెద్దలు పెద్ది రాఘవేంద్రరావు, రంగయ్య, గోపాల చారి, వడ్లమూడి సాయిబాబా, బర్మ సత్యనారాయణ, పాల్గొన్నారు.

# సపోర్ట్ వైర్ తెగి...కూలిన విద్యుత్ స్తంభం..

## ట్రాక్టర్‌పై పడడంతో ఇంటర్ విద్యార్థి మృతి

**-పొలంలో పనిచేస్తుండగా ఘోర ప్రమాదం**

**-మాదాపూర్ లో విషాద ఘటన**

**-ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థి జగన్‌కు అకాల మృతి**





**రాయికోడ్, ప్రజాజ్వాల:**
పొలంలో ట్రాక్టర్‌తో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్‌పై పడటంతో ఇంటర్మీడియట్ విద్యార్థి మృతి చెందిన విషాద ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జమాల్‌పూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయికోడ్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బర్దిపూర్ జగన్ (18) రాయికోడ్ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్నాడు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ఉండటంతో ఖాళీగా ఉండలేక అదే మండలంలోని నల్లంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్‌పై డ్రైవింగ్ పనులకు వెళ్లాడు.ఈ క్రమంలో జమాల్‌పూర్ గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో పత్తి కట్టెను చదును చేస్తుండగా ట్రాక్టర్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న వైర్‌ను ప్రమాదవశాత్తు తాకింది. వెంటనే ఆ విద్యుత్ స్తంభం విరిగి ఒక్కసారిగా ట్రాక్టర్‌పై పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న జగన్ తలపై స్తంభం పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి భారతిపురం బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై యాదగిరి తెలిపారు.ఈ ఘటనతో మాదాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చదువులో ముందున్న విద్యార్థి అకాల మరణం కుటుంబ సభ్యులను, గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది.

# పాండుగౌడ్ కుటుంబ సభ్యులకు కొలను హన్మంత్ రెడ్డి పరామర్శ



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ పరిధిలోని పాండు బస్తీ వ్యవస్థాపకుడు పాండు గౌడ్ గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన సందర్భంగా బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మనో ధైర్యాన్ని కలిపించారు . ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగి రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, హరి కిరణ్, కరణ్, గఫ్ఫార్ , రాంచందర్, రాజు హరి, నరేందర్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరుమార్పుపై మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన




**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%MGNREGS%) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బుధవారం ఈ సందర్భంగా సూరారం కాలనీ బస్‌స్టాప్ పరిధిలోని మహాత్మా గాంధీ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరు మీద ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చడం బీజేపీ ప్రభుత్వ రాజకీయ సంకుచితత్వానికి నిదర్శనం. పేరు మార్చడమే కాకుండా కూలీలకు కనీస వేతనాలు పెంచడం, పని దినాలు 100 నుంచి 200కి పెంచడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి అని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గారి పేరును పథకం నుంచి తొలగించడం దేశ చరిత్రను మార్చే ప్రయత్నంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, ఇటువంటి నిర్ణయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగి రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, హరి కిరణ్, ,కరణ్, గఫ్ఫార్ , రాంచందర్, రాజు హరి,నరేందర్, యూసఫ్, హేమ తులసి, శైలజ, రేఖ , ప్రసన్న, అర్చన, రమ్య, సంతోషి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఎండి జాకీర్, నరేందర్ రెడ్డి, నర్సింహా , చందు, బుచ్చి రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.




# లక్నోలో సిరీస్ సీల్.. 14వసారి సౌతాఫ్రికాకు షాకిచ్చేందుకు భారత్ భారీ స్కెచ్

ధర్మశాలలో జరిగిన మూడో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి విజయాన్ని అందించారు. లక్నో పిచ్ కూడా స్పిన్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉండటంతో, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వంటి స్పిన్నర్లు ఉన్న భారత్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే 2-1 ఆధిక్యంలో ఉన్న టీమిండియా, నేడు (డిసెంబర్ 17) లక్నో వేదికగా జరగనున్న నాలుగో మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు, సిరీస్‌లో నిలవాలంటే దక్షిణాఫ్రికాకు ఈ మ్యాచ్ గెలవడం తప్పనిసరి. లక్నోలోని ఏకానా స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. ఇక్కడ బంతి ఆగి రావడం వల్ల బ్యాట్స్‌మెన్స్ భారీ షాట్లు ఆడటం కాస్త కష్టంగా ఉండవచ్చు. అయితే, ఇటీవలి మ్యాచ్‌లలో పిచ్ బ్యాటింగ్‌కు కూడా సహకరిస్తోంది. ఈ మైదానంలో మొదట బ్యాటింగ్ చేసిన జట్లు ఎక్కువ విజయాలు సాధించాయి. టాస్ గెలిచిన కెప్టెన్ మొదట బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. సగటు స్కోరు 150-170 పరుగుల మధ్య ఉండే అవకాశం ఉంది. భారత్ సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రింకూ సింగ్/శివమ్ దూబే, అక్షర్ పటేల్/వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్. దక్షిణాఫ్రికా: ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్/బ్రెవిస్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్/డోనోవన్ ఫెరేరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, గెరాల్డ్ కోయెట్జీ, లుంగి ఎంగిడి, ఒట్నీల్ బార్ట్‌మన్. ధర్మశాలలో జరిగిన మూడో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి విజయాన్ని అందించారు. లక్నో పిచ్ కూడా స్పిన్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉండటంతో, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి వంటి స్పిన్నర్లు ఉన్న భారత్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# భారత్ గెలిస్తే రికార్డులే రికార్డులు.. సౌతాఫ్రికాకు చుక్కలు చూపించబోతున్న టీమిండియా లక్కీ జోడీ




భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ లక్నోలో జరగనుంది. ప్రస్తుతం టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకం. లక్నోలో భారత్ గెలిస్తే టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ లక్నోలో జరగనుంది. ప్రస్తుతం టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు చాలా కీలకం. లక్నోలో భారత్ గెలిస్తే టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఒకవేళ సౌతాఫ్రికా గెలిస్తే, సిరీస్ సమం అయి, చివరి టీ20 మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఈ కీలక పోరు కోసం ఇరు జట్లు పటిష్టమైన టీమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగాలని చూస్తున్నాయి. లక్నో పిచ్ పరిస్థితులను బట్టి టీమిండియా తన లక్కీ జోడీతో బరిలోకి దిగే అవకాశం ఉంది. టీమిండియా విజయానికి ప్రధాన ఆయుధంగా మారిన స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిల కలయికే ఇక్కడ లక్కీ జోడీ. వీరిద్దరూ కలిసి ఆడినప్పుడు భారత జట్టు అద్భుతమైన రికార్డును నమోదు చేసింది. 2025 లో ఈ ఇద్దరు కలిసి ఆడిన 8 పూర్తి టీ20 మ్యాచ్‌లలో, భారత్ ఏకంగా 7 మ్యాచ్‌లను గెలుచుకుంది. సౌత్ ఆఫ్రికాతో జరిగిన ప్రస్తుత సిరీస్‌లోని మూడవ టీ20 మ్యాచ్‌లో కూడా వీరిద్దరూ కలిసి ఆడారు, ఆ మ్యాచ్‌ను భారత్ గెలిచి సిరీస్‌లో ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ లక్కీ కాంబినేషన్ చూస్తుంటే సిరీస్‌ను ఇక్కడే ముగించడానికి భారత టీమ్ మేనేజ్‌మెంట్ వీరిని ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. లక్నో స్టేడియంలో టీమిండియా ఇప్పటివరకు మూడు టీ20 మ్యాచ్‌లను ఆడింది. ఆ మూడింటిలోనూ 100 శాతం విజయాన్ని నమోదు చేసింది. సౌతాఫ్రికాపై మాత్రం ఇదే మొదటి టీ20 మ్యాచ్. లక్నోలో భారత్ ఇంతకు ముందు ఆడిన రెండు టీ20 మ్యాచ్‌లలో కుల్దీప్ యాదవ్ కూడా భాగమయ్యాడు. రెండు వికెట్లు తీశాడు. వరుణ్ చక్రవర్తికి మాత్రం లక్నోలో టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం ఇదే మొదటిసారి కానుంది. లక్నోలో ఈ సెంటిమెంట్‌ను స్పిన్ జోడీ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ బలమైన ఆటతీరును ప్రదర్శించాలని భావిస్తోంది. నాల్గవ టీ20 కోసం ఇరు జట్ల అంచనా ప్లేయింగ్ ఎలెవన్ ఈ విధంగా ఉండవచ్చుటీమిండియా: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి. సౌతాఫ్రికా: క్వింటన్ డికాక్, రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్‌రమ్ (కెప్టెన్), డివాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో యాన్సెన్, కార్బిన్ బాస్, కేశవ్ మహారాజ్, ఎన్రిక్ నోర్జే, లుంగీ ఎన్గిడి. క్నోలో తన 100 శాతం విజయ రికార్డును కాపాడుకుంటూ టీమిండియా గెలిస్తే, అది భారత్‌కు వరుసగా 14వ టీ20 సిరీస్ విజయం అవుతుంది. అదే జరిగితే, సౌతాఫ్రికాకు 29 టీ20 మ్యాచ్‌లలో ఇది 19వ ఓటమి అవుతుంది.




# ఐపీఎల్ దెబ్బకు పీఎస్ఎల్ ఖాళీ..రూ.28 కోట్ల నష్టంతో పాకిస్తాన్ లీగ్‌కు పెద్ద ఎదురుదెబ్బ

ఐపీఎల్ 2026 వేలం కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్‌కు భారీ నష్టం వాటిల్లింది. పీఎస్ఎల్ జట్లలో కీలక సభ్యులుగా ఉన్న 11 మంది అంతర్జాతీయ ఆటగాళ్లను ఐపీఎల్ ఫ్రాంఛైజీలు దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. ఐపీఎల్ 2026 వేలం కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్ (%ూూా%)కు భారీ నష్టం వాటిల్లింది. పీఎస్ఎల్ జట్లలో కీలక సభ్యులుగా ఉన్న 11 మంది అంతర్జాతీయ ఆటగాళ్లను ఐపీఎల్ ఫ్రాంఛైజీలు దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. వీరి కోసం ఐపీఎల్ యాజమాన్యాలు మొత్తం రూ.27.3 కోట్లు వెచ్చించాయి. ఈ 11 మందిలో 10 మందిని వేలంలో కొనుగోలు చేయగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ రూ.3 కోట్లకు ముందే రిటైన్ చేసుకుంది. ఐపీఎల్, పీఎస్ఎల్ తదుపరి సీజన్లు ఒకే సమయంలో ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో, ఈ ఆటగాళ్లందరూ పీఎస్ఎల్‌ను వదులుకుని ఐపీఎల్‌లోనే ఆడే అవకాశం ఉంది. పీఎస్ఎల్ నుంచి ఐపీఎల్‌కు మారిన ఆటగాళ్లలో ఫిన్ అలెన్, జేసన్ హోల్డర్, టిమ్ సైఫర్ట్, మాథ్యూ షార్ట్, అకీల్ హొసేన్, కైల్ జేమీసన్, ల్యూక్ వుడ్, ఆడమ్ మిల్నే, జోర్డాన్ కాక్స్, బెన్ ద్వార్షుయిస్ వంటి ప్రముఖులు ఉన్నారు. వీరి చేరికతో ఐపీఎల్ జట్లు మరింత బలోపేతం కాగా, పీఎస్ఎల్ మాత్రం తన స్టార్ ఆటగాళ్లను కోల్పోయి కళ తప్పేలా కనిపిస్తోంది. ఆటగాళ్లు ఆర్థికంగా, క్రీడా పరంగా ఎంతో లాభదాయకమైన ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పీఎస్ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వేలంలో ఏ ప్లేయర్‌ను ఏ టీమ్ కొనుగోలు చేసిందనే వివరాలను పరిశీలిస్తే.. క్వెట్టా గ్లాడియేటర్స్‌కు ఆడిన ఫిన్ అలెన్‌ను కేకేఆర్ రూ.2 కోట్లకు, అకీల్ హొసేన్‌ను సీఎస్కే రూ.2 కోట్లకు, కైల్ జేమీసన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేశాయి. ఇస్లామాబాద్ యునైటెడ్ నుంచి జేసన్ హోల్డర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.7 కోట్లకు, మాథ్యూ షార్ట్‌ను సీఎస్కే రూ.1.5 కోట్లకు, జోర్డాన్ కాక్స్‌ను ఆర్సీబీ రూ.75 లక్షలకు, బెన్ ద్వార్షుయిస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.4.40 కోట్లకు దక్కించుకున్నాయి. కరాచీ కింగ్స్ నుంచి టిమ్ సైఫర్ట్‌ను కేకేఆర్ రూ.1.50 కోట్లకు, ఆడమ్ మిల్నేను రాజస్థాన్ రాయల్స్ రూ.2.40 కోట్లకు తీసుకున్నాయి. అలాగే పెషావర్ జల్మీకి ఆడిన ల్యూక్ వుడ్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు సొంతం చేసుకుంది. పీఎస్ఎల్, ఐపీఎల్ మధ్య తలెత్తిన ఈ చిక్కుముడికి ప్రధాన కారణం రెండు లీగ్‌ల షెడ్యూల్‌లు ఒకేసారి రావడం. నివేదికల ప్రకారం రెండు లీగ్‌లు మార్చి 26 నుండే ప్రారంభం కానున్నాయి. ఒకే సమయంలో రెండు లీగ్‌లు జరిగినప్పుడు, ఆటగాళ్లు సహజంగానే అత్యధిక ఆదాయం, క్రేజ్ ఉన్న ఐపీఎల్‌నే ఎంచుకుంటారు. ఈ 11 మంది ఆటగాళ్లు కూడా అదే బాటలో పయనిస్తూ పీఎస్ఎల్ తదుపరి సీజన్‌కు దూరం కానున్నారు. ఇది పీఎస్-ఎల్ ఫ్రాంఛైజీలకు ఆటగాళ్ల ఎంపిక విషయంలో పెద్ద సవాలుగా మారనుంది.

# అతడి పై మొదటి నుంచీ మా కన్ను ఉంది..గుజరాత్ టైటాన్స్ వేలంలోకి దిగితే మామూలుగా ఉండదు




ఐపీఎల్ 2026 కోసం అబుదాబిలో మంగళవారం జరిగిన మినీ-వేలంలో గుజరాత్ టైటాన్స్ తన పక్కా, ఖచ్చితమైన వ్యూహంతో ఆటగాళ్లను కొనుగోలు చేసింది. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌తో పాటు, ఇద్దరు భారతీయ అన్‌క్యాప్డ్ ఫాస్ట్ బౌలర్లు పృథ్వీ రాజ్ యారా, అశోక్ శర్మలను గుజరాత్ టైటాన్స్ తమ జట్టులోకి తీసుకుంది. ఐపీఎల్ 2026 కోసం అబుదాబిలో మంగళవారం జరిగిన మినీ-వేలంలో గుజరాత్ టైటాన్స్ తన పక్కా, ఖచ్చితమైన వ్యూహంతో ఆటగాళ్లను కొనుగోలు చేసింది. వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌తో పాటు, ఇద్దరు భారతీయ అన్‌క్యాప్డ్ ఫాస్ట్ బౌలర్లు పృథ్వీ రాజ్ యారా, అశోక్ శర్మలను గుజరాత్ టైటాన్స్ తమ జట్టులోకి తీసుకుంది. ఈ కొనుగోళ్ల వెనుక ఉన్న వ్యూహాన్ని, గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ కోచ్ అయిన పార్థివ్ పటేల్ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరంగా తెలియజేశారు. పార్థివ్ పటేల్ మాట్లాడుతూ.. "జేసన్ హోల్డర్ గత ఏడాదిన్నరగా టీ20 ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. అతను ఎక్కడ టీ20 లీగ్ ఆడినా, అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. అందుకే మేము చాలా కాలంగా అతనిపై దృష్టి పెట్టాము" అని తెలిపారు. అనుభవానికి ఎల్లప్పుడూ గుజరాత్ టైటాన్స్ ప్రాధాన్యత ఇస్తుందని, హోల్డర్ చాలా అనుభవజ్ఞుడైన ఆటగాడని, అంతేకాకుండా ఒక ఆల్‌రౌండర్ జట్టుకు ఎప్పుడూ ముఖ్యమని పార్థివ్ వివరించారు. లీగ్‌లలో, అంతర్జాతీయ స్థాయిలో హోల్డర్ మొత్తం 326 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అతను 345 వికెట్లు తీయడంతో పాటు, 134.92 స్ట్రైక్ రేట్‌తో 3,133 పరుగులు చేశాడు. వెస్టిండీస్ తరపున కూడా 86 మ్యాచ్‌లలో 97 వికెట్లు, 746 పరుగులు సాధించాడు. గుజరాత్ టైటాన్స్ లో చేరడానికి ముందు హోల్డర్ వంటి జట్ల తరపున ఆడాడు. అశోక్ శర్మ, పృథ్వీ రాజ్ యారా, ల్యూక్ వుడ్ రూపంలో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లను కొనుగోలు చేయాలనే వ్యూహంపై కూడా పార్థివ్ పటేల్ మాట్లాడారు. "అశోక్ శర్మ అద్భుతమైన ఫాస్ట్ బౌలర్. అతను దేశవాళీ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. మాకు ఒక అన్‌క్యాప్డ్ ఫాస్ట్ బౌలర్ అవసరం ఉంది. అందుకే అతనిపై మేము చాలా కాలంగా నిఘా ఉంచాం. అందుకే వేలంలో అతన్ని జట్టులోకి తీసుకున్నాం" అని పార్థివ్ తెలిపారు. అలాగే, గుజరాత్ టైటాన్స్ ప్రధాన పేసర్ అయిన రబాడాకు మద్దతు ఇవ్వడానికి ఒక లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అవసరం ఉందని, అందుకే పృథ్వీ రాజ్ యారా, ల్యూక్ వుడ్‌లను తీసుకున్నామని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పృథ్వీ రాజ్ యారా కూడా కొంత కాలంగా క్రికెట్ ఆడుతున్నాడని, అతన్ని జట్టులో చేర్చుకోవడం తమకు సంతోషంగా ఉందని పార్థివ్ పటేల్ పేర్కొన్నారు.

# ధోనీతో ఆడాలనేదే నా కల..ఆ డబ్బు విన్న తర్వాత కన్నీళ్లు ఆపుకోలేకపోయిన కార్తీక్



ఐపీఎల్ 2026 సీజన్ కోసం అబుదాబిలో మంగళవారం జరిగిన మినీ-వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ ఒక అన్‌క్యాప్డ్ ఆటగాడిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అయిన కార్తిక్ శర్మను చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ.14.20 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ 2026 సీజన్ కోసం అబుదాబిలో మంగళవారం జరిగిన మినీ-వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీ ఒక అన్‌క్యాప్డ్ ఆటగాడిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అయిన కార్తిక్ శర్మను చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ.14.20 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ధరతో కార్తీక్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ఆటగాడిగా, గతంలో అదే ధరకు అమ్ముడైన ప్రశాంత్ వీర్‌తో కలిసి సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచాడు. ఐపీఎల్‌లో ఇంతటి భారీ మొత్తానికి అమ్ముడవడంతో కార్తీక్ శర్మ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చెన్నై సూపర్ కింగ్స్ వంటి గొప్ప, విజయవంతమైన ఫ్రాంఛైజీలో భాగం కావడంపై కార్తీక్ శర్మ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అతని సంతోషానికి ముఖ్య కారణం ఎంఎస్ ధోనీ. ధోనీతో కలిసి ఆడటం ఆయన నుంచి నేర్చుకోవడం కోసం తాను చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు కార్తీక్ తెలిపాడు. జియో సినిమాతో మాట్లాడిన కార్తీక్.. "ముందుగా, నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ప్రత్యేక ధన్యవాదాలు. వారి సహకారం లేకపోతే నేను ఈ స్థాయికి చేరుకోలేకపోయేవాడిని. మా కుటుంబంలో అందరూ చాలా సంతోషంగా ఉన్నారు. ప్రస్తుతం ఇంట్లో అందరూ పండుగ వాతావరణంలో డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు" అని చెప్పాడు. వేలం ప్రక్రియ సమయంలో తాను పడిన ఆందోళనను, ఆ తర్వాత కలిగిన సంతోషాన్ని కార్తీక్ వివరించాడు. "బిడ్డింగ్ మొదలైనప్పుడు, నా పేరును ఎవరూ కొనుగోలు చేయరేమో అని నేను చాలా భయపడ్డాను. కానీ బిడ్ పెరుగుతూ పోతున్న కొద్దీ, నా కళ్ల నుంచి కన్నీళ్లు ఆగలేదు. వేలం పూర్తయిన తర్వాత కూడా నేను ఏడుస్తూనే ఉన్నాను. ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను. నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి నాకు మాటలు దొరకడం లేదు" అని కార్తీక్ తెలిపాడు. కార్తీక్ శర్మ గత సీజన్‌లో కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో కలిసి ట్రైనింగ్ తీసుకున్నాడు. ఈ 19 ఏళ్ల యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ముఖ్యంగా తన మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్‌కు, ముఖ్యంగా సిక్సర్లు కొట్టే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాడు. అతను ఇప్పటివరకు ఆడిన 12 టీ20 మ్యాచ్‌ల్లో 164 స్ట్రైక్ రేట్‌తో 334 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి ఏకంగా 28 సిక్సర్లు వచ్చాయి. రంజీ ట్రోఫీలో కూడా అతని ఈ సామర్థ్యం వల్లే గుర్తింపు వచ్చింది. అతని భారీ హిట్టింగ్ సామర్థ్యాన్ని చూసే చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం అతనిపై ఇంత పెద్ద మొత్తాన్ని ఖర్చు చేయడానికి ధైర్యం చేసింది.

# కావ్యపాప కాసుల వర్షం.. కట్‌చేస్తే..

## 38 బంతుల్లో కాటేరమ్మ నయా కొడుకు బీభత్సం.. మాటల్లేవంతే




ఐపీఎల్ 2026 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 13 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన అదే రోజు రాత్రి, లియామ్ లివింగ్‌స్టన్ 48 బంతుల్లో 76 పరుగులతో చెలరేగాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌తో అబుదాబి నైట్ రైడర్స్ జట్టు డెజర్ట్ వైపర్స్‌పై కేవలం ఒక్క పరుగు తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఇంటర్నేషనల్ లీగ్ టీ20 లో అబుదాబి నైట్ రైడర్స్ (%ూణఖ=%) జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం రాత్రి జరిగిన ఉత్కంఠభరిత పోరులో డెజర్ట్ వైపర్స్‌పై కేవలం 1 పరుగు తేడాతో విజయం సాధించి, ఆ జట్టు విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. ఈ విజయంతో నైట్ రైడర్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరచుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన అబుదాబి నైట్ రైడర్స్ ఆరంభంలోనే కష్టాల్లో పడింది. కేవలం 9 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును లియామ్ లివింగ్‌స్టన్ ఆదుకున్నాడు. 48 బంతుల్లో 76 పరుగులు (6 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. అతనికి అలీషాన్ షరాఫు (39), చివర్లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (24లి) చక్కటి సహకారం అందించడంతో నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. 182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన డెజర్ట్ వైపర్స్‌కు ఓపెనర్లు ఫఖర్ జమాన్ (44), మాక్స్ హోల్డెన్ (52) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ వికెట్ నష్టపోకుండా పవర్ ప్లేలో 53 పరుగులు చేశారు. ఒక దశలో వైపర్స్ విజయం ఖాయమనిపించినా, ఆండ్రీ రస్సెల్ (2/16) వరుస వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. సునీల్ నరైన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి ఒత్తిడి పెంచాడు. చివరి 12 బంతుల్లో 19 పరుగులు అవసరం కాగా, మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారింది. చివరి ఓవర్‌లో విజయానికి 12 పరుగులు కావాల్సి ఉండగా, బౌలర్ అజయ్ కుమార్ అద్భుతంగా బౌలింగ్ చేసి నైట్ రైడర్స్‌కు 1 పరుగు తేడాతో చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. వైపర్స్ 20 ఓవర్లలో 180/6 పరుగులకే పరిమితమైంది. అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్న లియామ్ లివింగ్‌స్టన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. కాగా, "ఐపీఎల్ 2026 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 13 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన అదే రోజు రాత్రి, లియామ్ లివింగ్‌స్టన్ 48 బంతుల్లో 76 పరుగులతో చెలరేగాడు. ఇదే ఫాంతో ఐపీఎల్ 2026లోనూ చెలరేగి హైదరాబాద్ జట్టును విజేతగా చేస్తాడని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

ప్రజాజ్వాల

గురువారం 18 డిసెంబర్ 2025




# బిజినెస్

## ఇలా క్రెడిట్ కార్డు వాడితే మీకు లాభమే లాభం.. చాలామందికి తెలియని చిన్న ట్రిక్



క్రెడిట్ కార్డు ఎలా వాడాలో తెలియక చాలామంది అప్పుల పాలవుతుంటారు. క్రెడిట్ కార్డు ఉంది కదా అని ఎలా పడితే అలా వాడేస్తూ ఉంటారు. కానీ బిల్లు కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల క్రెడిట్ కార్డు నుంచి 45 రోజుల పాటు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకోవచ్చు. ఇండియాలో క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. ఉద్యోగులు, వ్యాపారులతో పాటు సామాన్య వ్యక్తులు కూడా క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. కొంతమంది వీటిని ఎలా వాడాలో తెలియక అప్పుల పాలవుతుంటే.. మరికొంతమంది ఆఫర్లు, డిస్కౌంట్స్ పొందుతూ డబ్బులు ఆదా చేసుకుంటున్నారు. క్రెడిట్ ద్వారా మనం 45 లేదా 50 రోజుల వరకు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకోవచ్చు. మీ బిల్లింగ్ సైకిల్‌ను బట్టి మీరు 45 రోజుల పాటు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకోవచ్చు. ఈ సదుపాయం ఎలా పొందాలి..? మీ బిల్లింగ్ సైకిల్ ఎలా సెట్ చేసుకోవాలి? అనే విషయాలు తెలుసుకుందాం. మీరు కార్డును స్వైప్ చేసిన రోజు నుంచి కాకుండా మీ ట్రాన్సాక్షన్ బిల్లు చేసిన రోజు నుంచి బ్యాంకులు వడ్డీని లెక్కిస్తాయి. ప్రతి నెల బిల్ జనరేషన్‌కు ఒక ఫిక్స్ డ్ డేట్ అనేది ఉంటుంది. ఈ తేదీ తర్వాత మీరు చేసే ట్రాన్సాక్షన్లకు బిల్లింగ్ డేట్ ఎక్కువకాలం ఉంటుంది. దీని వల్ల మీరు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకునే కాలం ఎక్కువగా ఉంటుంది. అదే మీ బిల్లు జనరేషన్ అయ్యే టైమ్‌లో చేసే ట్రాన్సాక్షన్లకు టైమ్ తక్కువ ఉంటుంది. ఉదాహరణకు ఒక నెలలో ఐదో నుండి తదుపరి నెలలో నాల్గోవ తేదీ వరకు నడిచే బిల్లింగ్ సైకిల్‌ను తీసుకుందాం. మీరు ఆరవ తేదీ ఏదైనా కొనుగోలు చేస్తే, అది తదుపరి నెల బిల్లులో కనిపిస్తుంది. దీని వల్ల మీకు 45 రోజుల సమయం ఉంటుంది. అదే మూడో తేదీన ట్రాన్సాక్షన్లు చేస్తే కేవలం రెండు వారాలు మాత్రమే టైమ్ ఉంటుంది. మీరు క్రెడిట్ కార్డు బిల్లు మొత్తం చెల్లిస్తేనే లాభం జరుగుతుంది. బిల్లులో కొంత మొత్తాన్ని లేదా మినిమం బ్యాలెన్స్ చెల్లిస్తే నష్టపోతారు. బ్యాంకులు చెల్లించని భాగంపై మాత్రమే కాకుండా మొత్తం బ్యాలెన్స్‌పై వడ్డీని వసూలు చేస్తాయి. ఇలాంటి సమయంలో వడ్డీ లేని వ్యవధి కొనసాగుతుందని చాలామంది అనుకుంటారు. కానీ పూర్తిగా బిల్లు చెల్లించని సమయంలో ఆ ఆప్షన్ ఉండదు. మీరు వడ్డీ లేని కాలాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలంటే మీ ఖర్చులను బట్టి బిల్లింగ్ తేదీ ఎంచుకోండి. అలాగే కొత్తగా ఏమైనా కొనుగోలు చేసేటప్పుడు పెండింగ్ బిల్లును చెల్లించండి. మీరు వీటిని పాటిస్తే 45 రోజుల పాటు వడ్డీ లేని డబ్బులు వాడుకోవచ్చు. దీని వల్ల మీరు క్రెడిట్ కార్డు లాభదాయకంగా వాడుకోవచ్చు.

## సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా..? ఈ విషయాలు తెలుసుకోకపోతే పప్పులో కాలేసినట్లే..



ఆర్థిక స్తోమత లేనివారి సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేస్తుంటారు. చాలామంది డీలర్లు సెకండ్ హ్యాండ్ కార్ల అమ్మకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. కండీషన్‌లో లేని కార్లను విక్రయిస్తున్నారు. దీంతో సెకండ్ హ్యాండ్ కారు తీసుకోవాలంటే ఓనర్ దగ్గర తీసుకోండి. డీలర్ దగ్గర తీసుకోవాలంటే ఇలాంటి జాగ్రత్తలు పాటించండి. పెద్ద కుటుంబమైతే బైక్ ఉంటే సరిపోదు. ఎక్కడికైనా అందరూ కలిసి వెళ్లాలంటే కారు ఉండాల్సిందే. దీంతో తమ కష్టాన్ని ధారపోసి తమ కుటుంబం కోసం చాలామంది కారు కొనుగోలు చేస్తుంటారు. కారు కొనాలంటే లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆర్థిక స్తోమత సరిపోని చాలామంది సెకండ్ హ్యాండ్ కారు లేదా యూస్డ్ కార్లను కొనుగోలు చేస్తూ ఉంటారు. సెకండ్ హ్యాండ్ కారు పేరుతో మీకు కండీషన్స్‌లో లేని కారును మీకు కట్టబెట్టవచ్చు. దీంతో ఇలాంటి సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీకు నష్టం జరగకుండా చేసుకోవచ్చు. మీరు ముందు సెకండ్ హ్యాండ్ కారు కొనేముందు అది కండీషన్‌లో ఉందా.. లేదా అనేది చెక్ చేయాలి. బండి బాగానే నడుస్తుందా.. ఏమైనా ప్రాబ్లం ఉందా.. స్క్రాచులు, డెంట్స్ ఏమైనా ఉన్నాయా? అనేది చెక్ చేసుకోవాలి. టైర్ల పరిస్థితి ఎలా ఉండనేది చూడండి. ఇక ఇంజిన్ పరిస్థితి ఉందనేది చూడండి. ఇంజిన్ అనేది చాలా ముఖ్యం. అందుకే కారు స్టార్ట్ చేయగానే ఇంజిన్ శబ్దం ఎలా వస్తుంది.. పొగ ఏమైనా వస్తుందా..? గేర్లు బాగానే పనిచేస్తున్నాయా? అనేవి చూసుకోవాలి. ఇక మీరు కొనుగోలు చేసే సెకండ్ హ్యాండ్ కారుపై కేసులు ఏమైనా ఉన్నాయా అనేది తెలుసుకోండి. లేకపోతే భవిష్యత్తులో మీరు ఇబ్బంది పడతారు. ఇక కారుపై ట్రాపిక్ ఛలాన్లు ఉన్నాయా? అనేది తనిఖీ చేయండి. లేకపోతే తర్వాత మీరు ఛలాన్లు కట్టాల్సి ఉంటుంది. కొంతమంది డీలర్లు ప్రమాదానికి గురైన కార్లను లేదా కండీషన్‌లో లేని కార్లను మీకు కట్టబెట్టవచ్చు. దీంతో జాగ్రత్తగా వ్యవహరించండి. ఇక పొల్యూషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, లోన్‌పై కారు తీసుకుంటే %చీూజ% ఉందా.. లేదా అనే విషయాలు తెలుసుకోండి మీరు సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేయాలనుకున్నప్పుడు తప్పకుండా టెస్ట్ డ్రైవ్ చేయండి. ఓడోమీటర్ రీడింగ్ తప్పనిసరిగా చెక్ చేయండి. కారు తక్కువదూరం ప్రయాణించినట్లు రీడింగ్‌లో చూపిస్తే మీరు అనుమాన పడాల్సిందే. అలాంటి సమయంలో సర్వీస్ రికార్డులతో పోల్చుకుని చూడండి.

## వామ్మో.. రూపాయి పతనం ఆగడం లేదు.. జీతం తీసుకునేవారికి షాకేనా..!



గత కొద్దిరోజులుగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ భారీగా పెరుగుతోంది. రోజురోజుకు పతనమవుతూనే ఉంది. మంగళవారం ఏకంగా రూ.91 చేరుకోవడంతో జీవనకాల కనిష్ట స్థాయికి తాకినట్లు అయింది. రానున్న రోజుల్లో రూపాయి విలువ మరింతగా క్షీణించవచ్చని అంచానలు వెలువడటం దేశ ప్రజలను షాక్‌కు గురి చేస్తోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ భారీగా పడిపోతుంది. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఆల్ టైం రికార్డ్ కనిష్ట స్థాయికి పడిపోతుంది. మంగళవారం ట్రేడింగ్ ఒక దశలో ఏకంగా రూ.91.01కు చేరుకుంది. చరిత్రలో ఇదే కనిష్ట స్థాయిగా బిజినెస్ అనలిస్టులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో రూపాయి మరింతగా పతనమయ్యే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. దీని వల్ల వ్యాపార వర్గాలతో పాటు సామాన్యుడిపై కూడా ప్రభావం పడనుంది. రూపాయి క్షీణించడం వల్ల జీతం తీసుకునే సగటు ఉద్యోగితో పాటు సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం జరగనుందో ఇప్పుడు చూద్దాం. రూపాయి పతనం వల్ల ఆర్థిక వ్యవస్థ దిగజారే అవకాశముంది. దీని వల్ల కంపెనీల ఆదాయం తగ్గడం, ఖర్చులు పెరగడం వల్ల రిక్రూట్‌మెంట్స్ ఆపేయవచ్చు. ఇక కంపెనీలకు ఖర్చులు పెరగడం వల్ల ఇంక్రిమెంట్లు ఆపేయవచ్చు. అంతేకాకుండా బోనస్సులు, వేరియబుల్ పే లాంటివి తగ్గించవచ్చు. ఇలా జీతాలపై ప్రత్యక్షంగా రూపాయి పతనం ప్రభావం చూపే అవకావశాలు ఉన్నాయి. ఇక ద్రవ్యోల్బణం పెరగడం వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు స్థిరంగా ఉన్నా జీతం విలువ తగ్గుతుంది. ఇక రూపాయి కుప్పకూలడం మీ లోన్ ఈఎంఐపై కూడా ప్రభావం చూపవచ్చు. రూపాయి పతనం వల్ల ఎలక్ట్రానిక్స్‌తో పాటు మందులు, ఇందనం ధరలు పెరిగే అవకాశముంది. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఈ కారణాలతో ఆర్‌బీఐ వడ్డీ రేట్లు పెంచితే ఈఎంఐ తీసుకునేవారికి నష్టం జరుగుతుంది. ఫిక్స్‌డ్ వడ్డీ రేటుపై లోన్ తీసుకున్నవారికి ఎలాంటి ఇబ్బంది ఉండదు కానీ.. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారంగా లోన్ తీసుకున్నవారికి ఈఎంఐ పెరిగి నష్టం జరుగుతుంది. బ్యాంకుల నుంచి విదేశీ కరెన్సీలో లోన్లు తీసుకున్నవారికి రూపాయి పతనం వల్ల భారీగా దెబ్బ పడుతుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## లంచ్ తర్వాత గ్లాస్ మజ్జిగ తీసుకుంటే..



మజ్జిగ వేసవికి ప్రియమైన పానీయమే కాకుండా, అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ప్రోబయోటిక్స్‌తో జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తక్కువ క్యాలరీలతో బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. మజ్జిగ శరీరాన్ని చల్లబరిచి, హైడ్రేట్ చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షించి, వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. భోజనం తర్వాత మజ్జిగ తీసుకోవడం అత్యంత ప్రయోజనకరం. మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో చాలా మందికి ఇష్టమైన పానీయం. ఈ పులియబెట్టిన పాల పానీయం దాని తాజా రుచి, శరీరాన్ని లోపలి నుండి చల్లబరుస్తుంది. ఇది కేవలం శరీరాన్ని చల్లబరిచే పానీయం మాత్రమే కాదు.. అనేక పోషక విలువలు, ఔషధ గుణాలు కలిగిన సంపూర్ణ ఆహారం మజ్జిగ. శరీరానికి అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది. జీర్ణక్రియ, బరువు తగ్గడానికి సహాయపడటం నుండి ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వరకు ఇది మీ ఆరోగ్యానికి అనేక లాభాలను కలిగిస్తుంది. మజ్జిగను రోజులో ఏ సమయంలోనైనా తీసుకోవచ్చు. అయితే, దాని ప్రయోజనాలను పెంచుకోవడానికి, భోజనం తర్వాత తాగడం మరీ మంచిది. మధ్యాహ్నం లంచ్ సమయంలో ఒక గ్లాస్ మజ్జిగ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం.. మధ్యాహ్న భోజనంలో మజ్జిగను తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. మజ్జిగలోని ఆరోగ్యకరమైన బాక్టీరియా (ప్రోబయోటిక్స్), లాక్టిక్ ఆమ్లం పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది ఆహార పదార్థాలను సులభంగా విచ్ఛిన్నం చేసి, పోషకాలను గ్రహించడానికి సహాయపడుతుంది. అలాగే.. అజీర్తి, వాయువు, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి. పాల బదులు మజ్జిగ తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే మజ్జిగలో ప్రో బయోటిక్స్ ఉంటాయి. ఇవి మీ శరీరంలో గట్ బ్యాక్టీరియా పెంచుకునే అవకాశం కలుగుతుంది.మజ్జిగలో ప్రోబయోటిక్స్, వాటర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన హైడ్రేటెడ్‌గా ఉంటారు. ఇటీవల కొన్ని పరిశోధనల ప్రకారం, రెగ్యులర్‌గా మజ్జిగా తాగడం వలన %ాణూ% కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీని వలన రక్తప్రసరణ నియంత్రణలో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. మజ్జిగలో కూడా అతి తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. అంతేకాదు మజ్జిగ ప్రోబయోటిక్ పదార్థం. ఇది మీ శరీరంలో గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. శరీర బరువు నియంత్రణలో ఉండాలనుకునే వారు రెగ్యులర్‌గా మజ్జిగా తాగడం మంచిది. ఇందులో ఫ్యాట్ కంటెంట్ తక్కువ, పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. మజ్జిగ తాగడం వలన శరీరం చల్లబడుతుంది, దీని వలన శరీరం రీఫ్రెష్‌గా, హైడ్రేటెడ్‌గా ఉంటుంది. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్, గట్ హెల్త్‌కు మేలు చేసే బాక్టీరియా ఉంటుంది. దీని వలన జీర్ణశక్తి పెరుగుతుంది,గట్ హెల్త్ మెరుగవుతుంది. మజ్జిగలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది, దీని వలన శరీరం కూల్‌గా, హైడ్రేటెడ్‌గా ఉంటుంది. గట్ హెల్త్ మెరుగవడంతో పాటు, కడుపు ఉబ్బరం,మలబద్దకం తగ్గుతుంది. వృద్ధాప్యం అనేది సహజమైన ప్రక్రియ. కానీ, కొన్ని ఆహారాలు, పానీయాలు ఈ ప్రక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించవచ్చు. మజ్జిగలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మీ చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ముఖంపై ముడతలు, మచ్చలను తగ్గిస్తాయి.

## చికెన్, మటన్ లివర్ ఇష్టంగా తింటున్నారా..? వామ్మో జాగ్రత్త

మటన్.. చికెన్.. అబ్బ.. నాన్ వెజ్ అంటే ఇష్టపడని వారంటూ ఉండరు.. ఇక, కొంతమంది అయితే.. డైలీ మాంసాహారం ఉండాల్సిందే.. ముక్క లేనిదే ముద్ద దిగదు.. చాలామంది ఆదివారం నాన్ వెజ్ వంటలను వండుకోని తింటారు.. అయితే, ప్రస్తుతం సండే అనే కాదు.. వారాలతో పనిలేకుండా అన్ని రోజుల్లోనూ చికెన్, మటన్ తింటున్నారు. మటన్.. చికెన్.. అబ్బ.. నాన్ వెజ్ అంటే ఇష్టపడని వారంటూ ఉండరు.. ఇక, కొంతమంది అయితే.. డైలీ మాంసాహారం ఉండాల్సిందే.. ముక్క లేనిదే ముద్ద దిగదు.. చాలామంది ఆదివారం నాన్ వెజ్ వంటలను వండుకోని తింటారు.. అయితే, ప్రస్తుతం సండే అనే కాదు.. వారాలతో పనిలేకుండా అన్ని రోజుల్లోనూ చికెన్, మటన్ తింటున్నారు. వీటిలో ప్రత్యేకమైన డిష్ లు తయారు చేసుకుని రుచి చూస్తుంటారు.. ముఖ్యంగా కొంత మంది మటన్, చికెన్ లోని పలు పార్ట్స్ ను ఇష్టపడుతారు.. అలాంటి వాటిలో లివర్ (కాలేయం) ఎక్కువ తింటుంటారు. లివర్ ఫ్రై, లివర్ కర్రీ.. ఇలా చాలా రకాలుగా వండుకుని తింటున్నారు. అయితే, చికెన్, మటన్ లివర్ తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? తింటే ఏమైనా నష్టం వాటిల్లుతుందా..? డైటీషియన్లు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. మటన్ (మేక, గొర్రె మాంసం) ను చాలా రకాలుగా వండుకుంటారు. అయితే.. మటన్‌లో అత్యంత పోషకమైన భాగం లివర్.. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, పొటాషియం, ఐరన్, రాగి, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. ఈ లివర్ ను తినడం వల్ల రక్తహీనతను నివారించవచ్చు.. అంతేకాకుండా.. శరీర భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేయడానికి ఉపయోగపడుతుంది. మటన్ లివర్ లో విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి.. ఇవి కళ్లు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. దీనిలో ఉండే విటమిన్ బి12 రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అంతేకాకుండా నరాల బలహీనత సమస్యలను దూరం చేస్తుంది. అయితే.. మటన్ లివర్ తినడం వల్ల లాభాలతోపాటు.. నష్టాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.. గర్భిణీలు మటన్ లివర్ ను తక్కువ పరిమాణంలో తినాలి.. అలాగే అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు మటన్ లివర్ ను తినకూడదు. దీనిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది.. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇంకా ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు కూడా ఈ మటన్ లివర్ కి దూరంగా ఉండాలి. చికెన్ లివర్ ఎన్నో పోషకాలు దాగున్నాయి.. చికెన్ లివర్ లో విటమిన్ ఎ, బి, ప్రోటీన్స్, మినరల్స్, ఐరన్, విటమిన్ బి 12, ఫోలేట్, కాల్షియం వంటి పోషకాలు ఉన్నాయి.. ముఖ్యంగా చికెన్ లివర్ లో సెలీనియం మంచి మొత్తంలో ఉంటుంది. దీనివల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీని ద్వారా ఆస్తమా, ఇన్ఫెక్షన్, శరీరంలో మంట, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు తగ్గుతాయి.. అలాగే చికెన్ లివర్‌తో కంటి, చర్మ, రక్తహీనత సమస్యలను దూరం చేయడంతోపాటు.. దీనిలో విటమిన్ బి12 మెదడు చురుగ్గా పని చేసేలా చేస్తుంది. చికెన్‌లో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కొలెస్ట్రాల్ సమస్యలు, ఫ్యాటీ లివర్‌తో బాధపడేవారు దీనికి దూరంగా ఉండాలి. చికెన్ లివర్ తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి గుండె వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా కిడ్నీ వ్యాధితో బాధపడేవారు, జీర్ణ సమస్యలతో బాధపడేవారు చికెన్ లివర్ తినకూడదు.





# త్వరలో ఏఎన్ఆర్ రాక.. నాగార్జున ఏమన్నారంటే..?





సాధారణంగా ఎక్కడైనా సరే ఒక జంట వివాహం చేసుకుంది అంటే.. ఇక వారసుడిని ఎప్పుడు ఇస్తారు అని చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యులు అడుగుతూ ఉంటారు. అయితే సెలబ్రిటీలు ఇందుకు అతీతం కాదు అని చెప్పాలి. అయితే సామాన్య ప్రజల గురించి కాస్త పక్కన పెడితే..సెలబ్రిటీలు పబ్లిక్ ఫిగర్స్ కాబట్టి వీరికి సంబంధించిన వార్తలు ఇట్టే వైరల్ అవుతూ ఉంటాయి. ముఖ్యంగా ఒక్కొక్కసారి అందులో నిజం లేకపోయినా పుకార్లు మాత్రం చాప కింద నీరులా పాకుతూ ఉంటాయనడంలో సందేహం లేదు. దీనికి తోడు ఒక జంట గర్భం దాలుస్తున్నారు అంటే ఆ కుటుంబంలో చనిపోయిన వారు మళ్ళీ వీరి కడుపున పుడతారు అని అందరూ ఎదురు చూస్తూ ఉంటారు అనడంలో సందేహం లేదు. సరిగ్గా ఇప్పుడు అదే వార్త ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపిస్తోంది. త్వరలో ఏఎన్ఆర్ మళ్ళీ రాబోతున్నారు అంటూ ఒక వార్త సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. తాజాగా ఈ విషయంపై నాగార్జున స్పందించారు. అసలు విషయంలోకి వెళ్తే.. అక్కినేని నాగార్జున పెద్ద కొడుకు నాగచైతన్య సమంతను వివాహం చేసుకున్నప్పుడు.. సమంత గర్భం దాల్చింది అంటూ అప్పట్లో వార్తలు బాగా వినిపించాయి. అయితే అందులో నిజం లేకపోయింది. పైగా పెళ్లైన నాలుగేళ్లకే సమంత నాగచైతన్య నుంచి విడిపోయింది. ఇక గత ఏడాది శోభిత ధూళిపాళ్లతో నాగచైతన్య రెండవ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ గర్భం వార్తలు నాగచైతన్య విషయంలో కాదు ఆయన తమ్ముడు ప్రముఖ హీరో అఖిల్ విషయంలో ఊపందుకున్నాయి. అక్కినేని అఖిల్ గత ఏడాది సాంప్రదాయ హిందూ పద్ధతిలో జైనాబ్ తో ఏడు అడుగులు వేసిన విషయం తెలిసిందే. అయితే గత రెండు నెలల నుండి ఈ జంట తమ మొదటి బిడ్డను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు అని.. త్వరలోనే ఏఎన్ఆర్ మళ్ళీ రాబోతున్నారు అంటూ వార్త సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. నిజానికి ఇలాంటి రూమర్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించడంతో తాజాగా ఇదే ప్రశ్న నాగార్జునకు ఎదురయింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఆయన నగరంలో జరిగిన ఒక ఆరోగ్య కార్యక్రమంలో పాల్గొనగా.. ఒక మీడియా ప్రతినిధి మాట్లాడుతూ..” త్వరలో మీరు తాత కాబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇందులో ఎంత నిజం ఉంది?”అని ప్రశ్నించగా.. ఆయన మొదట షాక్ అయ్యి.. ఆ తర్వాత నవ్వి.. “ఇలాంటి శుభవార్తలు ఏవైనా ఉంటే నేనే స్వయంగా ప్రకటిస్తాను” అంటూ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఏది ఏమైనా త్వరలో ఏఎన్ఆర్ రాబోతున్నారని.. అఖిల్ – జైనాబ్ జంట తమ తొలి బిడ్డకు ఆహ్వానం పలకబోతోంది అంటూ వస్తున్న వార్తలకు ఒక్క మాటతో క్లారిటీ ఇచ్చారు నాగార్జున.

# రష్మిక తర్వాత అదే విషయం వల్ల విసుగుచెందిన మరో హీరోయిన్..!



ఇటీవలి కాలంలో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. మన రోజువారి జీవితంలో భాగం అయిపోతూ వస్తోంది. కానీ అదే టెక్నాలజీని కొందరు తప్పుగా ఉపయోగిస్తూ..ఇతరులకు తీవ్రమైన మానసిక వేదన.. నష్టాలు.. కలిగిస్తున్నారు. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో ఉండే హీరోయిన్స్.. ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలోనే నకిలీ ఫోటోలు..డీప్ ఫేక్ వీడియోలు..అసత్య కథనాలు వైరల్ అవుతున్నాయి. ఇంతకుముందు హీరోయిన్ రష్మిక మందన్నకు సంబంధించిన డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా పెద్ద సంచలనం సృష్టించింది. అప్పట్లో చాలామంది.. ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కూడా చేశారు. అయినప్పటికీ.. ఆ ఘటన తర్వాత కూడా ఏఐ దుర్వినియోగం ఆగలేదు. ఆ తర్వాత కూడా ఎంతోమంది హీరోయిన్స్ ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇదే సమస్య శ్రీలీలకూ ఎదురైంది. ఇక ఇదే విషయంపై ఇన్‌స్టాగ్రామ్ లో ఎమోషనల్ అయ్యింది ఈ హీరోయిన్. సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేస్తూ..ఏఐతో తయారయ్యే నకిలీ కంటెంట్‌కు మద్దతివ్వొద్దని చెప్పింది. టెక్నాలజీ మన జీవితాన్ని సులభం చేయడానికి ఉండాలి కానీ ఇబ్బంది పెట్టడానికి కాదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. “నేను చేతులు జోడించి ప్రతి సోషల్ మీడియా యూజర్‌ను ఒకటే కోరుతున్నాను. దయచేసి ఏఐతో తయారయ్యే అర్థంలేని కంటెంట్‌కు మద్దతివ్వకండి. టెక్నాలజీని ఉపయోగించండి.. అంతేగాని దుర్వినియోగం చేయకండి. రెండింటి మధ్య చాలా తేడా ఉంది. టెక్నాలజీ జీవితం సులభం చేయడానికి ఉండాలి, కష్టం చేయడానికి కాదు” అని స్పష్టంగా చెప్పింది. అంతేకాదు, సినిమా రంగంలో పనిచేసే ప్రతి అమ్మాయి గురించి కూడా ఆమె మాట్లాడింది. “సినిమా రంగంలో ఉన్న ప్రతి అమ్మాయి ఎవరికో ఒకరి కూతురు, మనవరాలు, సోదరి, స్నేహితురాలు లేదా సహోద్యోగి అయి ఉంటుంది. మేము అందరం కూడా సురక్షిత వాతావరణంలో పని చేస్తున్నామనే నమ్మకంతో ఈ ఇండస్ట్రీలో ఉండాలనుకుంటున్నాం. సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు నాకు తెలియలేదు. వాటిని నా దృష్టికి తీసుకొచ్చిన వారందరికీ ధన్యవాదాలు. సాధారణంగా నేను చిన్న విషయాలను పట్టించుకోను. కానీ ఇది మాత్రం చాలా బాధాకరంగా ఉంది. నా తోటి నటీమణులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు” అని తెలిపింది. “గౌరవంతో, ప్రేక్షకులపై నమ్మకంతో మీ అందరిని మా వెంట నిలవమని కోరుతున్నాను. ఇకపై ఈ విషయాన్ని అధికారులే చూసుకుంటారు” అని శ్రీలీల తన పోస్ట్‌ను ముగించింది. ఈ సోషల్ మీడియాలో ఏఐ ఫోటోలు షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సినీ అభిమానులు కొందరు కామెంట్లు పెడుతున్నారు.




# రౌడీ గ్లింప్స్‌కి గెట్ రెడీ బాయ్స్!



టీమ్ కూడా రౌడీ స్పీడులోనే షూటింగ్‌ని పూర్తి చేయాలని ఎలాంటి గ్యాప్ తీసుకోకుండా వర్క్ చేస్తోంది. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మళ్లీ స్పీడు పెంచేశాడు. వరుస ఫ్లాపులు, తన మార్కు ఎంటర్‌టైన్‌మెంట్ మిస్సవుతూ వస్తున్న విజయ్ సినిమాల విషయంలో రాకెట్ స్పీడుతో దూసుకుపోతున్నాడు. కింగ్‌డమ్ తరువాత వరుసగా ప్రాజెక్ట్‌లని లైన్‌లో పెట్టి చక చకా వాటి షూటింగ్స్ పూర్తి చేస్తున్నాడు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్న విషయం తెలిసిందే. రవికిరణ్ కోల డైరెక్షన్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న రూరల్ అండ్ రస్టిక్ మూవీ రౌడీ జనార్ధన లో నటిస్తున్నాడు. ఈ మూవీలో రౌడీ స్టార్ సరికొత్త గెటప్‌లో, సరికొత్త మేనరిజమ్స్‌తో కనిపించనున్నాడట. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన వెంటనే పట్టాలెక్కించిన విజయ్ రాకెట్ స్పీడుతో షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కింగ్‌డమ్ తరువాత ఏ మాత్రం గ్యాప్ ఇవ్వకుండా రౌడీ జనార్ధన తో ప్రేక్షకుల్ని తనదైన మార్కు ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఆకట్టుకుని బ్లాక్ బస్టర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకుకోవాలనే పట్టుదలతో వర్క్ చేస్తున్నాడు. టీమ్ కూడా రౌడీ స్పీడులోనే షూటింగ్‌ని పూర్తి చేయాలని ఎలాంటి గ్యాప్ తీసుకోకుండా వర్క్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే షూటింగ్‌ని వీలైనంత వేగంగా పూర్తి చేసి ప్రమోషన్స్‌ని కూడా అంతే స్పీడుగా స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే.. అంటూ విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఈ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్‌ని టార్గెట్ చేసిన విజయ్ దేవరకొండ మరోసారి తన స్వాగ్‌ని చూపించి బాక్సాఫీస్‌ని షేక్ చేయాలనుకుంటున్నాడట. ఇందులో విజయ్ దేవరకొండకు జోడీగా కీర్తి సురేష్ నటిస్తోంది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్నఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని డిసెంబర్ 18న భారీ స్థాయిలో మేకర్స్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. కానీ గ్లింప్స్‌ని అధికారిక వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్ 22న రిలీజ్ చేస్తారని, అది కూడా ప్రసాద్స్ మల్టీప్లెక్స్ థియేటర్‌లో కాకుండా సింగిల్ స్క్రీన్స్‌లో రిలీజ్ చేయబోతున్నారని తెలిసింది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మేకర్స్ రిలీజ్ చేయనున్నారట. నిర్మాత దిల్ రాజు బర్త్‌డే డిసెంబర్ 18. ఈ రోజునే గ్లింప్స్ రిలీజ్ డేట్‌ని అధికారికంగా టీమ్ ప్రకటించనున్నారని తెలిసింది. అంతే కాకుండా ఈ మూవీని వచ్చే ఏడాది దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారని ఇన్ సైడ్ టాక్.

# రాజాసాబ్ బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?

‘బాహుబలి’తో యావత్ సినీ ప్రపంచం తెలుగు సినిమా ఇండస్ట్రీ వైపు ఆశ్చర్యంగా చూసేలా చేసి పాన్ ఇండియా స్టార్ అనిపించుకున్న హీరో ప్రభాస్. అప్పటి నుంచి పాన్ ఇండియా క్రేజ్‌ని, మార్కెట్‌ని సొంతం చేసుకున్న ప్రభాస్ అదే స్థాయి ప్రాజెక్ట్‌లని లైన్‌లో పెడుతూ స్పీడు పెంచేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో నాలుగు క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఉన్నాయి. ప్రతీ ప్రాజెక్ట్ రికార్డు స్థాయిలో బిజినెస్ చేస్తున్నాయి. ‘రాజాసాబ్’ బిజినెస్ కూడా ఇదే పంథాలో జరిగినట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ నటించిన తొలి హారర్ కామెడీ మూవీ ఇది. మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా, ఐవీవై ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై టి.జి.విశ్వప్రసాద్, ఇషాన్ సక్సేనా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జనవరి 9న సంక్రాంతి సందర్భంగా పాన్ ఇండియా వైడ్‌గా ఐదు భాషల్లో భారీగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా 20రోజులు మాత్రమే ఉంది. స్టార్టింగ్ నుంచి ఈ ప్రాజెక్ట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నా బిజినెస్ మాత్రం ప్రభాస్ రేంజ్‌లోనే జరిగిందని తెలిసింది. ముందు అభిమానుల్లో, సినీ లవర్స్‌లో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి తగ్గినా ట్రైలర్ రిలీజ్ తరువాత ఆసక్తి క్రమంగా పెరుగుతూ వస్తోంది. ట్రైలర్‌లో ప్రభాస్‌ని వింటేజ్ లుక్‌లో చూపించిన తీరు, తన డైలాగ్ డెలివరీ, క్యారెక్టర్‌ని డిజైన్ చేసిన తీరు ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేసింది. దీంతో ఈ మూవీ బిజినెస్ కూడా భారీ స్థాయిలో అంటే ప్రభాస్ రేంజ్‌లో జరిగినట్టుగా ఇన్ సైడ్ టాక్. తెలుగు రాష్ట్రాల్లో ‘ది రాజా సాబ్’ థియేట్రికల్ బిజినెస్ రూ.160 కోట్ల మేరకు జరిగినట్టుగా తెలిసింది. ఇక ఓవర్సీస్, హిందీ వెర్షన్ మార్కెట్ కలిపి రూ.350 కోట్లు బిజినెస్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నాన్ థియేట్రికల్ రైట్స్‌తో కలిపి మొత్తం బిజినెస్ రూ.600 కోట్లు క్రాస్ చేసే అవకాశం ఉందని కూడా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వింటేజ్ ప్రభాస్ లుక్, అండ్ డైలాగ్స్ డెలివరీ, సంక్రాంతి సీజన్, కామెడీ ఎలిమెంట్స్, తొలి సారి ప్రభాస్ నటించిన కామెడీ హారర్ కావడం ఈ సినిమాకు ప్రధాన ప్లస్ లుగా మారనున్నాయి. ఈ మూవీలో సంజయ్‌దత్, బోయన్ ఇరానీ, జరీనా వాహబ్ లతో పాటు సముద్రఖని, యోగిబాబు, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. తొలి సారి ప్రభాస్ తన పంథాకు పూర్తి భిన్నంగా చేసిన కామెడీ హీరర్ మూవీ కావడం, సినిమా మొత్తం ఫ్యామిలీ ఆడియన్స్‌ని, పిల్లలని ఎంటర్ టైన్ చేసే విధంగా రూపొందడంతో ఎక్కువగా ఫ్యామిలీస్ థియేటర్లకు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అదే జరిగితే ‘ది రాజాసాబ్’ బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడం ఖాయం.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.